AKANDA BHOOMI RNI : TGTEL/25/A3217

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 05 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, బుదవారం 22-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



కేబినెట్‌కు పట్టిన మకిలిని కడిగేస్తాం


దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు

## బీజేపీని గెలిపిస్తే ఎవరు అడ్డొచ్చినా మళ్లీ నిర్మిస్తాం



- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై తెలంగాణ బీజేపీ కీలక నేత, కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.
- బీజేపీ అభ్యర్థి నామినేషన్ ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై తెలంగాణ బీజేపీ కీలక నేత, కేంద్రహోంశాఖ సహాయ మంత్రి మిగతా 2లో

## 'దానం నాగేందర్ మా ఎమ్మెల్యే'

**నీతి, రీతి ఏమైనా ఉందా?..**

**90 శాతం పనులను మా ప్రభుత్వమే పూర్తి చేసింది**

**2000 పడకలతో నిమ్స్ విస్తరణను ప్రారంభించాం.**

హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ నియోజకవర్గం ఇబ్రహీం నగర్‌లోని బస్తీ దవాఖాన కు కేటీఆర్ పరిశీలించారు.

బస్తీ దవఖానను సందర్శించి పేషెంట్‌ల సమస్యలపై ఆరా తీశారు.

గతంలో ప్రజలకు, ముఖ్యంగా పేదలు అందరికీ అందుబాటులో ఉండేలా 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశాము.

వాటితో పాటు తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్లను ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా పరీక్షలు కూడా అందుబాటులోకి తేచ్చామని అన్నారు.

జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసి, దానికి అనుబంధంగా ఒక ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజారోగ్యాన్ని పూర్తిగా పక్కన పెట్టారు, బస్తీ దవాఖానాలను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.

హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ నియోజకవర్గం ఇబ్రహీం నగర్‌లోని బస్తీ దవాఖాన కు కేటీఆర్ పరిశీలించారు. మిగతా 2లో




## ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కోవద్దు



- మునుగోడులో మద్యం విక్రయాల విషయంలో తానేమి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోకు విరుద్ధంగా మాట్లాడటం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.
- అధికారంలోకి వస్తే బెల్ట్ షాప్ లు ఎత్తివేయిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిందని, కాంగ్రెస్ శాసనసభ్యుడిగా తాను పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదన్నారు. మిగతా 2లో

## జపాన్ ప్రధానిగా తొలి మహిళ



జపాన్ చరిత్రలో సరికొత్త రికార్డు నమోదైంది. జపాన్ ప్రధానిగా తొలిసారి ఓ మహిళ ఎన్నికైందిలిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు సనే తకైచి ఎన్నికయ్యారు.

జపాన్ చరిత్రలో సరికొత్త రికార్డు నమోదైంది. జపాన్ ప్రధానిగా తొలిసారి ఓ మహిళ ఎన్నికైందిలిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు సనే తకైచి ఎన్నికయ్యారు. మిగతా 2లో

## మళ్లీ మొదటికి వచ్చిన గాజా యుద్ధం



గాజా యుద్ధం మళ్లీ మొదటికి వచ్చింది. మరోసారి రఫాపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది.

గాజా యుద్ధం మళ్లీ మొదటికి వచ్చింది. మరోసారి రఫాపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. ఖాన్ యూనిస్‌పై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో 29 మంది మిగతా 2లో

## కటకటాల్లోకి ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ!



జైలుకు ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ

లిబియా నిధుల కేసులో ఐదేళ్ల జైలు శిక్ష

పారిస్‌లోని చారిత్రక లా శాంటే జైలుకు తరలింపు

ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ నేడు పారిస్‌లోని చారిత్రక లా శాంటే జైలులోకి ఖైదీగా అడుగుపెట్టనున్నారు. 2007 ఎన్నికల ప్రచారం కోసం లిబియా నుంచి అక్రమంగా మిగతా 2లో

## సీఎం రేవంత్ రెడ్డివి ఫ్యూడలిస్టు ఆలోచనలు




- కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల్లో చీకట్లే కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ మాజీ ఎంపీ బాల్క సుమన్ మండిపడ్డారు.
- కాంగ్రెస్ ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తలకు గన్ లతో బెదిరిస్తున్నారని ఆరోపించారు.
- అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రుల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల్లో చీకట్లే కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ మాజీ ఎంపీ బాల్క సుమన్ మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ భవన్ లో మీడియాసమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మిగతా 2లో

## పోలీసులు స్వేచ్ఛగా విధులు నిర్వర్తించే పరిస్థితులు కల్పించాం

**ఏమిచ్చినా మీ రుణం తీర్చుకోలేము**

**మా ప్రభుత్వం పోలీసుల సంక్షేమం కోసం అనేక చర్యలను చేపట్టింది**

**ఆ బాధ్యతతోనే పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రత్యేక విద్యా సంస్థలు**

**పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది**

**సైబర్ నేరాల నియంత్రణలో దేశంలో తెలంగాణ టాప్‌లో ఉంది"**

తెలంగాణ పోలీసుశాఖ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు.

హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

పోలీసు అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు.

తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారథ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణమని అన్నారు.

హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే అని చెప్పారు.

రెండేసి కీలక విభాగాలను సైతం సమర్థవంతంగా నడిపిస్తున్న మహిళా ఐపీఎస్ అధికారులను చూసి తెలంగాణ గర్విస్తోందని అన్నారు.

ఇంతటి కఠినమైన సవాళ్లతో బాధ్యతలు నిర్వర్తిస్తున్న పోలీసులకు ఎటువంటి కష్టం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని గుర్తుచేశారు.



తెలంగాణ పోలీసుశాఖ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో పోలీసు అమరవీరుల మిగతా 2లో

## జీఎస్టీ తగ్గించి ప్రజలకు మోదీ బహుమతి ఇచ్చారు



- దేశంలోని ప్రజలకు ప్రధాని మోదీ జీఎస్టీ తగ్గించి బహుమతి ఇచ్చారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు.
- హైదరాబాద్‌లోని భాగ్యలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
- కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో బట్టలు, ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు కూడా తగ్గాయని చెప్పారు.

దేశంలోని ప్రజలకు ప్రధాని మోదీ జీఎస్టీ తగ్గించి బహుమతి ఇచ్చారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మిగతా 2లో

## రాముడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్'

**అన్యాయానికి ప్రతీకారం తీర్చుకున్న భారత్: ప్రధాని మోదీ**

రాముడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామన్న ప్రధాని

జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు వేల కోట్ల ఆదా అని వెల్లడి

స్వదేశీ వస్తువులనే వాడాలంటూ ప్రజలకు పిలుపు

త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అవుతుందన్న మోదీ



దీపావళి పర్వదినం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ మిగతా 2లో

## వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజం పూర్తిగా అంతం




మావోయిజానికి 2026 మార్చి డెడ్‌లైన్ అన్న రక్షణ మంత్రి

ఒకప్పటి రెడ్ కారిడార్లు ఇప్పుడు గ్రోత్ కారిడార్లుగా మారాయని వ్యాఖ్య

ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి వస్తున్న నక్సలైట్లు

పోలీసు సంస్మరణ దినోత్సవంలో అమరవీరులకు నివాళులు

దేశంలో మావోయిజంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

## ముందు నీ కుటుంబాన్ని చక్కదిద్దుకో.. మాకు నీతులు తర్వాత చెప్పొచ్చు

**మూసీ సుందరీకరణ అంటే ఇండ్లు కూల్చడం కాదు**

తెలంగాణ రేవంత్ రెడ్డి గన్ కల్చర్ తీసుకొచ్చాడు.. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపుతప్పాయి అంటూ హరీష్ రావుమాట్లాడిన మాటలకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కౌంటర్ ఇచ్చారు.

పండుగపూట కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద పడి హరీష్ రావు ఏడుస్తున్నడు.. ఇంట్లో కూర్చోలేక నోటికొచ్చినట్లు వాగుతున్నడు అని విమర్శించారు.



తెలంగాణ రేవంత్ రెడ్డి గన్ కల్చర్ తీసుకొచ్చాడు.. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపుతప్పాయి అంటూ హరీష్ రావుమాట్లాడిన మాటలకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కౌంటర్ ఇచ్చారు. మిగతా 2లో

## ముస్లిం యూత్ సొసైటి అధ్యక్షుడు ఇస్మాయిల్ కు క్యాంపెనింగ్ షిప్ చేంజ్ మేకర్ 2025 అవార్డు అందజేతలి





**యర్రగొండపాలెం అక్టోబర్ 21 అఖండ భూమి న్యూస్:** యర్రగొండపాలెంనకు చెందిన ముస్లిం యూత్ సొసైటి అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ కు క్యాంపెనింగ్ షిప్ చేంజ్ మేకర్ 2025 అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమం ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో క్యాంపెనింగ్ షిప్ వారి ఆధ్వర్యంలో జరిగింది. షేక్ ఇస్మాయిల్ ముస్లిం యూత్ సొసైటి ద్వారా సుమారు 2500 మందికి రక్తదానం చేయించడంతో పాటు బడుగు,బలహీన వర్గాల కుటుంబాలకు చెందిన ఆపదలో ఉన్న వారిని అన్ని రకాలుగా ఆదుకోవడంతో ముందున్నారు. ఆయన సేవలను గుర్తించిన క్యాంపెనింగ్ షిప్ నిర్వాహకులు క్యాంపెనింగ్ షిప్ చేంజ్ మేకర్ 2025 అవార్డు కార్యక్రమంలో భాగంగా షేక్ ఇస్మాయిల్కు అవార్డును అందజేశారు. ఈ అవార్డును అందుకున్న షేక్ ఇస్మాయిల్ ను యర్రగొండపాలెం ప్రాంత ప్రజలు ఆయనను అభినందించారు.

## మాజీ శాసనసభ్యులు శ్రీ వరుపుల సుబ్బారావు గారు జన్మదిన వేదిక లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మురళిరాజు



**ప్రత్తిపాడు(అఖండభూమి న్యూస్ అక్టోబర్ 21):** అన్నవరం గ్రామంలో రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో జరుగుచున్న ప్రత్తిపాడు నియోజవర్గం మాజీ శాసనసభ్యులు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (సిఈసి)సభ్యులు శ్రీ వరుపుల సుబ్బారావు పుట్టినరోజు సందర్భంగా అన్నవరం వైఎస్ఆర్సిపి నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి లిముఖ్య అతిథిగా పాల్గొన్న మురళిరాజు లి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని సుబ్బారావు కి సాలువ తో సత్కరించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో అన్నవరం ఎంపీటీసీ దడాల సతీష్ అన్నవరం సర్పంచ్ శెట్టిబత్తులు కుమార్ రాజా అన్నవరం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు అన్నవరం వైస్ సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు కొన బాబ్జి గింజల కొండబాబు వెంకటేశ్వరరావు బలువు రాంబాబు బీళ్ళ ప్రసాద్ కటకం ఈశ్వరరావు రవి కటకం ప్రసాద్ పెద్దింటి లక్ష్మణ్ నౌడు శ్రీనివాస్ బండారు అర్జున్ రావు బొల్లు నాగేశ్వరరావు పోకనాటి వెంకటేశ్వరరావు వైఎస్ఆర్సిపి ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తెలుగు మరియు సంస్కృత అకాడమీ చైర్మన్ ను కలిసిన సాహితీవేత్త గొట్టిముక్కుల నాసరయ్య



**త్రిపురాంతకం అక్టోబర్ 21 అఖండ భూమి:** త్రిపురాంతకం మండలానికి చెందిన స్థానిక కవి, సాహితీవేత్త, శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య మంగళవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు మరియు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్. డి. విల్సన్ (శరత్ చంద్ర ) ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా తెలుగు భాషకు పూర్వ వైభవం తీసుకురావాలని, పాఠశాల, కళాశాల స్థాయిలో తెలుగు ఖచ్చితంగా ఉండాలని, పాఠశాల, కళాశాలలో గ్రంధాలయాలు ఏర్పాటు చేసి అకాడమీ ద్వారా విద్యార్థులలో సృజనాత్మక శక్తి పెంపొందించే విధంగా కథలు, కవితలు, వ్యాసాలు, దేశ నాయకుల జీవిత చరిత్రల పుస్తకాలను పంపిణీ చేయాలని తెలిపారు, ఈ సందర్భంగా నాసరయ్య రాసిన నడిచే నీడలు పుస్తకాన్ని చైర్మన్ కు అందజేశారు, అనంతరం చైర్మన్ జాషువా జయంతిని పురస్కరించుకొని నాసరయ్యను శాలువ, జాషువా మెమోంటోతో సత్కరించారు.

## పాఠశాలకు రంగులు అద్దిన ప్రజానాయకుడు

గుంటుపల్లి ఎలిమెంటరీ స్కూల్‌కు సొంత నిధులతో పెయింట్ వేయించిన టిడిపి నాయకుడు విధుల వెంకటరాముడు

ఉపాధ్యాయులు, గ్రామస్థుల చేత ఘన సన్మానం







**వెల్దుర్తి, అక్టోబర్ 21 (అఖండ భూమి):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం గుంటుపల్లి గ్రామంలోని ఎలిమెంటరీ పాఠశాల గోడలు కాలక్రమేణా రంగు ఊడి నిర్లక్ష్యంగా కనిపించేవి. ఈ పరిస్థితిని గమనించిన గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు విధుల వెంకటరాముడు స్వప్రయత్నంతో, స్వంత ఖర్చుతో పాఠశాల గోడలకు కొత్త పెయింటింగ్ చేయించి పాఠశాల రూపురేఖలను పూర్తిగా మార్చేశారు. పిల్లలకు శుభ్రమైన, ఆకర్షణీయమైన వాతావరణం అవసరమని భావించి సామాజిక సేవాభావంతో ముందుకు వచ్చిన వెంకటరాముడి ఈ చొరవను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు నీరజ, గ్రామానికి చెందిన ఈదుల వెంకటరాముడు, విద్యార్థులు, గ్రామస్థులు కలిసి ఆయనకు పూలమాలలతో స్వాగతం పలికి, పాఠశాల ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ "ప్రభుత్వం కోసం ఎదురు చూడకుండా స్వయంగా ముందుకు వచ్చి పిల్లల విద్యాభవిష్యత్తు కోసం కృషి చేయడం ప్రశంసనీయం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందులో స్కూల్ చైర్మన్ జి సుధాకర్ జుట్ల వెంకట శేషిరెడ్డి వల్లెపు శేషన్న డి శివ నారాయణ డి నారాయణ సలీంద్ర కృష్ణ జమ్మి చెట్టు శీను గోగుల సుంకన్న గొట్టిపాటి జయరాముడు వల్లెపు మోహన్ వల్లెపు సుచంద్ర ఆటో సూరి గుంటుపల్లి గ్రామం ఎలిమెంటరీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## పోలీస్ అమరవీరులకు నివాళులర్పించిన ఆలమూరు ఎస్సై,పోలీస్ సిబ్బంది.




**ఆలమూరు, అక్టోబర్ 21(అఖండ భూమి న్యూస్):** విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరణీయమని ఆలమూరు ఎస్సై జి నరేష్ అన్నారు. అక్టోబర్ 21పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలమూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్సై నరేష్,పోలీస్ సిబ్బందితో కలిసి పోలీస్ అమరవీరులకు నివాళి అర్పించారు.

## ముసురుమిల్లి గ్రామంలో ప్రజా సేవా కార్యక్రమాలు సర్పంచ్, ఎంపీటీసీ చురుకైన పర్యటన







**రంపచోడవరం, అక్టోబర్ 21 (అఖండ భూమి న్యూస్)** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ముసురుమిల్లి పంచాయతీ పరిధిలోని ముసురుమిల్లి కొత్త వీధి కాలనీలో సర్పంచ్ కోసు రమేష్ బాబు, ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం ఆధ్వర్యంలో శనివారం శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలోని నీటి ట్యాంకులను శుభ్రపరచించడంతో పాటు, డ్రెయినేజ్ కాలువల్లో బ్లీచింగ్ చల్లి పరిసరాలను శుభ్రంగా ఉంచే చర్యలు తీసుకున్నారు. తదుపరి వారు అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల విద్యాభ్యాసం, ఆరోగ్య పరిరక్షణ, పోషకాహార సరఫరా వంటి అంశాలను వివరంగా పరిశీలించారు. పిల్లలకు అందిన సరుకుల నాణ్యతను పరిశీలించి సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ రోషిణి, మహిళా పోలీస్ కృష్ణవేణి, గ్రామస్థులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూరు జెడ్పిటిసి వారా నూకరాజు హత్య

హత్య సంఘటనపై జిల్లా కలెక్టర్ ఎస్పీ సమాధానం చెప్పాలి

వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు డిమాండ్.







**అక్టోబర్ 21 అఖండ భూమి న్యూస్:** ఉద్యమాలే ఊపిరిగా పనిచేస్తూ గిరిజన సమస్యలపై గల మెత్తుతూ అంచలంచెలుగా రాజకీయంగా ఎదిగి భూతగాదాల్లో కొయ్యూరు జడ్పిటిసి వారానూక రాజు దుండగులు చేతిలో హతమయ్యారు . భారత కమ్యూనిస్టు పార్టీలో చేరినప్పటి నుండి పార్టీ నిర్మాణం తో పాటు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందుండే వారు. సిపిఐ పార్టీలో మండల స్థాయిలో అనేక పార్టీ పదవులు అలంకరించారు. 2001లో జరిగిన జెడ్పిటిసి ఎన్నికల్లో సిపిఐ పార్టీ నుండి కొయ్యూరు మండలం జడ్పిటిసిగా భారీ మెజార్టీతో గెలుపొందారు. తిరిగి 2005 జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సిపిఐ పార్టీ నుండి ఉమ్మడిజడ్పిటిసి అభ్యర్థి పోటీచేసి ఎన్నికై ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా కూడా పనిచేశారు. అనంతరం మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో వైయస్సార్ పార్టీ లో చేరి 2021 లో జరిగిన జడ్పిటిసి ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి నుండి భారీ మెజార్టీతో నూకరాజు గెలుపొందారు. రాజకీయంగా ఏ పార్టీలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేసేవారని అందరిలో గుర్తింపు తెచ్చుకున్నారు. అదేవిధంగా ప్రజా సమస్యలను అధికారులు దృష్టికి తీసుకు వెళ్లడంలో తనదైన శైలిలో వ్యవహరిస్తూ అధికారులుచే పనులు చేయించేవారని, ఏదైనా ప్రజా సమస్య పరిష్కారం కాకుంటే ఎంతటి వారినైనా ఎదిరించే స్వభావంగా వ్యక్తిగా నూకరాజు ఈ ప్రాంతంలో ముద్రపడ్డారు. కానీ అనకాపల్లి జిల్లారోలుగుంట మండలం చటర్జీ పురంలో తనకు ఉన్న పది ఎకరాల భూమి విషయంలో ఆ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు జడ్పిటిసి వార నూకరాజు కు భూ తగాదాలు గత కొన్ని ఏళ్లుగా జరుగుతూనే ఉన్నాయి. ఈ భూ తగాదాల్లోనే గతంలో కూడా జడ్పిటిసి వారా నూకరాజు పై ప్రత్యర్థులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన అప్పట్లో చోటుచేసుకుంది. అదే భూమి విషయంలో గిరిజనులకు జడ్పిటిసి ద్వారా నూకరాజుకు తగాదాలు చోటు చేసుకోవడంతో మంగళవారం ప్రత్యర్థులు చేతిలో హత్యకు గురయ్యారు. జడ్పిటిసి వార నూకరాజుకు భార్య ఇద్దరు కుమార్తెలు కొడుకు ఉన్నారు. హత్య జరిగిన సంఘటనపై వైసిపి పార్టీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు, మాజీ ఎమ్మెల్యే కొట్ట గొల్లి భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీ గుడ్డేటి మాధవి, నర్సీపట్నం ప్రభుత్వ హాస్పటల్ వద్ద మంగళవారం రాత్రి బైఠాయించి ఆందోళనకు దిగారు. జడ్పిటిసి గా ఉన్న వ్యక్తికే రక్షణ కల్పించలేని ప్రభుత్వము ప్రజలకు ఏం రక్షణ కల్పిస్తుందని వారు అన్నారు. హత్యకు పాల్పడిన వ్యక్తులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించి వారానూక రాజు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# వై పాలెంలో అక్రమంగా ఇసుక కుంభకోణం

యర్రగొండపాలెంలో టన్ను ఇసుక..

రూ.1500 ఇచ్చి కొనుగోలు చేయాల్సిందే..




**యర్రగొండపాలెం అక్టోబర్ 21 అఖండ భూమి న్యూస్:** యర్రగొండపాలెం ఇళ్ల నిర్మాణాలకు ఇసుక లభ్యమయ్యే వాగుల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చునని ప్రభుత్వం చెబుతుంది. ఇసుక స్టాక్ యార్డు నిర్వాహకులపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు ఇసుక లభ్యం కాని చోట దూరాన్ని బట్టి రవాణా చార్జీలు నిర్ణయించింది. యర్రగొండపాలెంలో టన్ను ఇసుక రూ.1500లుగా నిర్ణయించారు. దీంతో గృహ నిర్మాణదారులు బెంబేలెత్తి పోతున్నారు. ఇసుక లభ్యమయ్యే చోట ప్రైవేటు వాహనాలను ఏర్పాటుచేసుకుని ఇసుక తెచ్చుకుందామనుకుంటే యర్రగొండపాలెం నియోజకవర్గంలోకి బయట నుంచి ఇసుక యార్డు నిర్వాహకులు వాహనాలను రానివ్వడం లేదు. కొంటే మా దగ్గరే కొనాలి.. లేకపోతే మానుకోండి అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇసుక ధరలను చూసి గృహ నిర్మాణదారులు బెంబేలెత్తిపోతున్నారు. ఇళ్లు కట్టుకోవాలనే ఆసక్తి ఉన్న వారు కూడా విరమించుకుంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుక ధరలు ఆకాశాన్నండటంతో పేదలు ఇళ్లు నిర్మించుకోలేకపోయారు. అప్పట్లో ఇసుక విక్రయాలపై పెద్దఎత్తున విమ ర్శలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచితంగా ఇసుక ఇస్తామని ఎన్నికల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక రేవుల నుంచి ప్రజలు ఉచితంగా ఇసుక తెచ్చుకోవచ్చుని జీఓ జారీ చేశారు. రవాణా చార్జీలు మాత్రం ప్రజలు చెల్లిస్తే సరిపోతుంది. దూరాన్ని బట్టి రవాణా చార్జీలు నిర్ణయించారు. యర్రగొండపాలెంలో ఇసుక ధర అధికంగా ఉండ టంతో కొంత మంది పక్క నియోజకవర్గాల నుంచి ప్రైవేటు వాహనాలలో ఇసుకను తెప్పించుకుంటున్నారు. దీంతో ఇసుక యార్డు నిర్వాహకులు ఎక్కడికక్కడ ప్రైవేటు వ్యక్తులను ఏర్పాటుచేసుకుని ఆ వాహనాలను అడ్డుకుంటున్నారు. మీరు బయట నుంచి ఇసుక తెచ్చుకుంటే మాకు కప్పం కట్టాల్సిందేనని హుకుం జారీ చేస్తున్నారు. పక్క నియోజకవర్గాల్లో అయితే ఆన్లైన్లో ఇసుక బుక్ చేసుకుంటే టన్ను రూ.900లకే దొరుకుతుంది. తమకు అనుకూలంగా ఉన్న చోట ఇసుకను తెచ్చుకునే హక్కు ఉందని, దీనిని అడ్డుకోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలాగైతే వైసీపీ ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి తేడా ఏముందని విమర్శలు గుప్పిస్తున్నారు. యర్రగొండపాలెం ఇసుక స్టాక్ యార్డ్-2 ప్రభుత్వం నిర్ణయించిన ఇసుకధర 1.500 ఇసుక యార్డు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి గిద్దలూరు నియోకవర్గానికి చెందిన వ్యక్తులు యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఇసుక యార్డులు నిర్వహిస్తున్నారు. దోర్నాల, కుంట, యర్రగొండపాలెంలో స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేశారు. టన్ను రూ.1500 చొప్పున విక్రయిస్తున్నారు. ఇసుక ధర అధికంగా ఉండటం వల్లే నియోజకవర్గంలో గృహ నిర్మాణాలు కుంటుపడ్డాయి. ప్రజ లు ఇసుకను తమకు ఇష్టం వచ్చిన చోట కొనుగోలు చేస్తే వాహనాలను రావనివ్వ కుండా నిర్వాహకులు అడ్డుపడటంలో అంతర్యమేమిటో అధికారులే తేల్చాలి. ఈ విక్ర యాలు ఇలాగే కొనసాగితే కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు రావడం ఖాయం. వెంటనే ఇసుక యార్డు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో మరో తల్లీబిడ్డ బలి!

## వైద్యుల నిర్లక్ష్యం హత్యతో సమానం: ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆగ్రహం

కోటం బాపనమ్మ మృతి సహజం కాదు వైద్యుల నిర్లక్ష్యం వల్ల జరిగిన హత్యే" అని మండిపడ్డ నాయకులు

బాధ్యులైన వైద్యులు, అధికారి లపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపాలి" డిమాండ్






**రంపచోడవరం, అక్టోబర్ 21 (అఖండ భూమి న్యూస్)** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం, వైద్య పరమైన తప్పిదం కారణంగా ఒక నిండు ప్రాణం మట్టిలో కలిసిందని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. రంపచోడవరం మండలం నరసాపురం గ్రామానికి చెందిన కోటం బాపనమ్మ అనే గర్భిణీ మహిళ 12 రోజుల క్రితమే ప్రసవం కోసం ఏరియా ఆసుపత్రిలో చేరారని ఆయన తెలిపారు. అయితే, 19వ తేదీ ఉదయం కాన్పు నొప్పులు రావడంతో ఉదయం 6 గంటలకు ఆమెను ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకెళ్లి, ఎనిమిది గంటల వరకు సిబ్బంది బలవంతంగా డెలివరీ చేయించే ప్రయత్నం చేశారని, ఆ సమయంలో సరైన వైద్య సన్నద్ధత లేకుండానే హడావుడిగా ఆపరేషన్ చేపట్టారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆపరేషన్ అనంతరం రిపోర్ట్‌లో బాపనమ్మకు కేవలం రెండు గ్రాముల రక్తం మాత్రమే ఉన్నట్లు తేలిందని, అలాంటి పరిస్థితిలో ఆపరేషన్ చేయడం పూర్తిగా వైద్యనేరమని కుంజ శ్రీను మండిపడ్డారు. రక్తహీనతతో బాలింతరాలు పూర్తిగా నల్లగా మారి స్పృహ కోల్పోయినప్పటికీ వైద్యులు నిర్లక్ష్యం వహించారని తెలిపారు. పుట్టిన బిడ్డకు శ్వాస సమస్యలు రావడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, తల్లిని మాత్రం సమయానికి తరలించకపోవడంతో ప్రాణాలు కోల్పోయిందని ఆయన అన్నారు. రాత్రి 12.30 నుండి 1.00 గంటల మధ్యలో పరిస్థితి విషమించాక హడావుడిగా రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినా, అప్పటికే ఆలస్యమై బాపనమ్మ మృతి చెందినట్లు ఆయన వివరించారు. ఇది మరణం కాదు, హత్య!" ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆగ్రహం కుంజ శ్రీను మాట్లాడుతూ, "రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో కొనసాగుతున్న నిర్లక్ష్యం, వైద్యుల అజాగ్రత్త కారణంగా ఆదివాసుల ప్రాణాలు వరుసగా బలైపోతున్నాయి. మాతా-శిశు మరణాలపై చర్యలు తీసుకుంటామని చెప్పే జిల్లా కలెక్టర్ మాటలు కేవలం పత్రికా ప్రకటనల వరకే పరిమితమయ్యాయి. ఇది మానవతా విరుద్ధం" అని ఘాటుగా విమర్శించారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న కొంతమంది వైద్యుల సర్టిఫికేట్లు కూడా అనుమానాస్పదంగా ఉన్నాయని, వారి అర్హతలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు కలెక్టర్ బదిలీ డిమాండ్ బాపనమ్మ మృతి ఒక వైద్యనేరమని పేర్కొంటూ, ఆపరేషన్ చేసిన డాక్టర్లు, సూపరింటెండెంట్ మరియు జిల్లా వైద్యాధికారులపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్ చేసింది. అదేవిధంగా, జిల్లా కలెక్టర్‌పై కూడా తీవ్ర విమర్శలు గుప్పిస్తూ "ఈ జిల్లాకి పట్టిన దరిద్రం ఆయనే. వెంటనే బదిలీ చేయాలి" అని కుంజ శ్రీను ఘాటుగా అన్నారు. "మాతా-శిశు మరణాలపై అధికారులు చర్యలు తీసుకుని ఉండి ఉంటే బాపనమ్మ వంటి అమాయక ఆదివాసులు ఈ రోజు ప్రాణాలు కోల్పోవాల్సి రాలేదు. ఆదివాసులను ఈ అధికారులు ఆటపట్టిస్తున్నారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబానికి పరామర్శ %-% శిశువుకు వైద్యం అందించాలని విజ్ఞప్తి కోటం బాపనమ్మ మృతదేహానికి ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శిశువుకు ఉత్తమ వైద్యం అందించాలని అధికారులను కోరారు. ఈ

# రంపచోడవరం డివిజన్‌లో ఆధ్యాత్మిక శోభ దీపావళి వేడుకలతో వెలుగుల హారం!

విరాట్ విజయ ఆంజనేయ స్వామి, శ్రీకోదండరామాలయాల్లో భక్తుల తాకిడి





**రంపచోడవరం, అక్టోబర్ 21 (అఖండ భూమి న్యూస్)** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం మండలం ప్రతీ మూలలో వెలుగులు, ప్రతి హృదయంలో భక్తి ఈ దృశ్యం శనివారం రాత్రి రంపచోడవరం కేంద్రంలో కనిపించింది. దీపావళి పర్వదినం సందర్భంగా పట్టణంలోని వివిధ ఆలయాలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడాయి. స్థానిక శ్రీ విరాట్ విజయ ఆంజనేయ స్వామి సహిత శ్రీకోదండరామాలయం, నారాయణగిరిపై ఉన్న శ్రీరంప వేంకటేశ్వరస్వామి ఆలయం, సంతమార్కెట్‌లోని శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వరస్వామి ఆలయం, దేవి గుడి ఆలయం, మరియు శ్రీ సాయిబాబా మందిరం వంటి అనేక ఆలయాలు నానా రంగుల వెలుగులతో, పూలతో, దీపాలతో అలంకరించబడ్డాయి. ప్రత్యేక పూజలు భక్తుల హర్షం ఆలయ అర్చకులు శ్రీ లింగాల సీతారామాంజనేయ ప్రసన్న కుమార్ శర్మ, శ్రీ అద్దంకి వేంకటేశ్వరరావు, శ్రీ యజ్ఞాసూర్య సాయి కిరణ్ లు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపాల అలంకరణ, దీపారాధన, ఆలయ ప్రదక్షిణలు చేస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పండుగ వాతావరణంగా మార్చారు. భక్తుల పాల్గొనికతో వైభవం మరింత పెరిగింది ఈ కార్యక్రమాలలో ఆర్.ఎస్.ఎస్. ప్రతినిధి సార్ల చిన్నారెడ్డి కుటుంబసహితంగా, ఎస్.ఎస్.యఫ్ ప్రతినిధి గుడ్ల అంకశ్రీనివాసరెడ్డి, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యవర్గ సభ్యులు ు అన్నవరెడ్డి కృష్ణ కిషోర్, నల్లమిల్లి వేంకటరామారెడ్డి, పింజర్ల నాగవీరభద్రరావు, రావూరి పుష్కరం దంపతులు, లీలానాగువీరభద్రగుప్తా, వెలిశెట్టి వీరభద్ర ప్రసాద్, కారం సత్యవేణి, వేంకటలక్ష్మి, చక్రపాణి, జొన్నలగడ్డ బాలసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. విరాట్ విజయ ఆంజనేయ స్వామి సహిత శ్రీకోదండరామాలయ కమిటీ సభ్యులు, అయ్యప్పస్వాములు కూడా దీపాల అలంకరణలో భాగస్వాములై దీపావళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. దైవభక్తి ప్రజాసంకల్పానికి ప్రతీక ఈ సందర్భంగా రంపచోడవరం హిందూ ధర్మ ప్రచార భక్త మండలి కో-ఆర్డినేటర్ నల్లమిల్లి వేంకటరామారెడ్డి మాట్లాడుతూ "కార్తీకమాసం మొత్తం దైవసంబంధిత కార్యక్రమాలతో ప్రజలు ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి. ప్రతి మనిషి మనసులో భక్తి దీపం వెలిగితే విశ్వమంతా సుఖ సంతోషాలతో నిండిపోతుంది" అని ఆకాంక్షించారు.

**దీపావళి సందేశం:**

"ప్రతి మనసులో వెలుగు ప్రసరించాలి, అజ్ఞానాంధకారం తొలగిపోవాలి" ు ఈ సందేశంతో రంపచోడవరం పట్టణం భక్తి, ఆనందాల కాంతులలో తేలియాడింది.

# ఉన్నత విద్యే అభివృద్ధికి బాట!

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి కుంజా శ్రీను

న్యాయ విజ్ఞాన సదస్సులో విద్య, చట్ట అవగాహనపై ప్రత్యేక దృష్టి



**రంపచోడవరం నియోజకవర్గం, అక్టోబర్ 21 (అఖండ భూమి న్యూస్)** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవి పట్నం మండలం ఇందుకూరు న్యాయసేవాధికార సంస్థ, ఆదివాసి సంక్షేమ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో దేవీపట్నం మండలం ఇందుకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కోసం మంగళవారం "న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు"ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ప్రధాన అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ు "ఉన్నత విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యం. విద్యార్థులు చిన్నప్పటి నుంచే సమాజంపై అవగాహన పెంపొందించుకోవాలి. క్రమశిక్షణ, సమయపాలనతో పాటు స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితే ఏజెన్సీ ప్రాంతం నుంచే సివిల్ సర్వీసెస్, గ్రూప్ పరీక్షలు, మెడికల్, ఇంజినీరింగ్ వంటి రంగాల్లో శిఖరాలను అధిరోహించవచ్చు" అని తెలిపారు. తదుపరి ఆయన మాట్లాడుతూ, "కాలం తిరిగి రాదు ు దాన్ని వృధా చేయకూడదు. విద్యార్థులు గంజాయి, మద్యం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. ఇవి భవిష్యత్తు నాశనం చేయడమే కాకుండా కుటుంబాలను దెబ్బతీస్తాయి. బదులుగా ఆంగ్లభాష, కంప్యూటర్ పరిజ్ఞానం వంటి ఆధునిక నైపుణ్యాలను నేర్చుకోవాలి" అని సూచించారు. అలాగే, విద్యార్థులు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలు గురించి తెలుసుకోవడం, వాటిని పాటించడం ఎంతో అవసరమని ఆయన హితవు పలికారు. "రాజ్యాంగం చెప్పిన బాధ్యతలు విస్మరించిన పౌరుడు దేశానికి ప్రమాదం అవుతాడు. కాబట్టి పాఠశాలలో బోధించే విషయాలతో పాటు చట్టపరమైన అవగాహన కూడా ప్రతి విద్యార్థికి ఉండాలి" అని ఆయన జోరుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మరియు మండల న్యాయసేవాధికార సంస్థ వాలంటీర్లు యాలగడ్డ నాగేశ్వరరావు, చోడి ప్రదీప్ కుమార్ దొర, కంగాల అబ్బాయి దొర, చోడి ఏడుకొండలరావు దొర, కలుముల జోగిరాజు దొర, పీతా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సాధించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను ఘనంగా జరుపుకున్న రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్



**రాజమహేంద్రవరంబీ అఖండ భూమి:** సాధించిన " స్వాతంత్ర దినోత్సవ వేడుకలను " మేడా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .. నేతాజీ సుభాష్ చంద్రబోస్ వీరోచిత పోరాటంతో 1943 అక్టోబర్ 21 న అధికారికంగా ప్రకటించుకున్న భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయం వద్ద అర్పిసి అధినేత మేడా శ్రీనివాస్ సారథ్యంలో అత్యంత ఘనంగా నేతాజీ సాధించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను జరుపుకున్నారు . ముందుగా జాతీయ జండాను మేడా శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు . అనంతరం భారతదేశం కోసం నేతాజీకి వెన్ను దన్నుగా నిలిచి ఆత్మ బలిదానానికి సిద్దపడిన యోధురాలు " నీరా ఆర్యా " ను , స్వాతంత్ర్యం అనంతరం భారతదేశం కోసం పాకిస్తాన్ జైల్లో చిత్రహింసలు అనుభవించి దేశం కోసం ప్రాణాలు విడిచిన రవీంద్ర కౌశిక్ లను స్మరించుకున్నారు నేతాజీ ని స్ఫూర్తిగా తీసుకుని ఎందరో ఆత్మబలిదానాలతో సాధించుకున్న స్వాతంత్ర్యం దినం 1943,అక్టోబర్ 21 తేది అని , ఈ రోజునే నేతాజీ సారథ్యంలో అధికారికంగా భారతీయ పాలన అధికారం లోకి వచ్చినది . ఈ రోజు భారతీయుల వీరోచిత పోరాటాలకు , నేతాజీ గుండె ధైర్యానికి బ్రిటిష్ పాలకులు భయపడి పారిపోయిన గొప్ప రోజు నేటి రోజు . అప్పటి కొంతమంది భారతీయ బ్రిటిష్ వారి మోచేతుల నీళ్లు త్రాగిన ఆ నాటి కాంగ్రెస్ అధినేతలు భారతీయుల ప్రాణ త్యాగాలతో నేతాజీ ప్రకంపనలతో సాధించిన స్వాతంత్రియాన్ని ఎలాగైనా మరుగున పెట్టాలి అని బ్రిటిష్ వారితో కుట్రలు సాగించి ఈ వీరోచిత దినం ను చరిత్ర పుటల్లో కనుమరుగయ్యే విధంగా కుట్రలు చేసారు . నేతాజీ పేరు బ్రిటిష్ వెన్నులో వణుకు పుట్టించిన కారణంగా ఆ నాటి కాంగ్రెస్ నేతలుగా వున్న గాంధీ నెహ్రూ లే స్వాతంత్ర్యం భారతీయులకు రావటానికి కారణం అని బ్రిటిష్ వారి రికార్డులలో తప్పును ఒప్పుగా నమోదు చేయించారు . నేటికి సాధించు కున్నటువంటి స్వాతంత్ర్యం ను విస్మరిస్తు గాంధీ - నెహ్రూ లు ప్రకటించిన స్వాతంత్ర్య దినం ను వేడుకగా జరుపుకుంటున్నాము . సాధించుకున్నటువంటి స్వాతంత్ర్యం ను మరిచిపోతున్నాము. ఇక నుండి ప్రతి భారతీయుడు నేతాజీ సారథ్యంలో పూర్తి స్వేచ్ఛను సాధించుకున్న రోజు అక్టోబర్ 21 న స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోవాలని , ప్రభుత్వం కూడా ఈ వాస్తవ వీరోచిత చరిత్రను గుర్తించి స్వాతంత్ర్య వేడుక దినంగా ప్రకటించాలి . ఈ రోజునే సెలవు దినంగా ప్రకటించాలని , నేతాజీ స్ఫూర్తితో భారతీయులు అందరు దేశం కోసంమే బ్రతకాలి , దేశం కోసమే మరణించాలి అనే ఉగ్గు పాలను జన్మతః బిడ్డలకు తల్లిదండ్రులు ఊపిరిగా నింపాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపునిచ్చారు . యావత్ అఖండ భారతదేశంలోనే తొలి సారిగా నేతాజీ సారథ్యంలో సాధించుకున్న వాస్తవ స్వాతంత్ర్య దినోత్సవాన్ని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజమండ్రి లో జరుపుకుంటున్నందుకు మిక్కిలి సంతోషంగా వుందని , ఈ ఘటన రాబోవు చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని , ఈ వీరోచిత స్వాతంత్ర్య దినం 82 ఏళ్ల అననంతరం తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి లో జరుపుకుంటున్న ఈ చారిత్రిక అంశం ప్రపంచ చరిత్రలో లిఖించ బడుతుందనటంలో ఏ మాత్రం సందేహమే లేదు . రాజకీయాలకు అతీతంగా ప్రతి భారతీయుడు ఈ గొప్ప దినం ను స్వాతంత్ర్య దినంగా ఆచరించాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ మన భారత పౌరులను కోరారు అనంతరం బ్రిటిష్ వారిని గజ గజ లాడించిన భారతీయ యోధుడు శ్రీ శ్రీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటం వద్ద గౌరవ అంజలి ఘటించి పౌర వందనాలు సమర్పించారు వందేమాతర గీతాలాపనతో దేశ భక్తిని చాటుకున్నారు . దేశం కోసం బ్రిటిష్ వారితో అంతిమ పోరాటం సాగించి స్వేచ్ఛను ప్రసాదించిన ఆ మహా యోధుడు మరణం ఒక మిస్టరి. ప్రజల హృదయాల్లో నేటికి జీవించి ఉన్నటువంటి ఒక మహా నేత సుభాష్ చంద్ర బోస్ . యావత్ ప్రపంచంలోనే వుండరు . నేతాజీ వంటి మరో పోరాట యోధుడు నేటికి లేరని , నేతాజీ భారతీయుల ప్రతిష్ఠకు ఐ కాన్ కు మించిన ఐ కాన్ వంటివారు . భారతదేశ చరిత్రలో నేతాజీ తో పాటుగా ఎందరో దేశం కోసం ప్రాణాలు అర్పించి బ్రిటిష్ వాళ్ళను ప్రాణ భయంతో పారిపోయేలా చేసారని, ఆ నాటి కాంగ్రెస్ వాళ్ళ కుట్రలతో ఆ పోరాట యోధుల చరిత్రను , వారి పేర్లను చరిత్ర పుటల్లో లేకుండా చేసారు . ఆ నాడు బ్రిటిష్ వారు మన పౌరులపై ఆధిపత్యం చెలాయిస్తే , గాంధీ , నెహ్రూలు మతోన్మాద చర్యలకు అగ్గి రాజేసి బ్రిటిష్ వారి కుట్రలకు పరోక్షంగా సహకరించరనే ఆరోపణలు బలంగా ఉండేవి . నేతాజీ మరణం సహజం కాదనేది యదార్థం అని మెజార్టీ భారతీయుల విశ్వాసం అని ఆయన కన్నీటి పర్యాంతం అయ్యారు . అనంతరం పార్టి సెక్యులర్స్ , శ్రేణులు సాధించుకున్న స్వాతంత్ర్య దినోత్సవ దినం గొప్పతనంను స్మరించుకుని స్వీట్లు పంచుకున్నారు . భారతీయుల త్యాగాలను చర్చించుకున్నారు ఈ చారత్రిక భారత స్వాతంత్ర్య వేడుకలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ పెండ్యాల కామరాజు , కాసా రాజు , డి వి రమణమూర్తి , లంక దుర్గా ప్రసాద్ , బర్ల ప్రసాద్,

# కులాల మధ్య చిచ్చుకు అంబటి రాంబాబు, జక్కంపూడి రాజా కుయుక్తులుజనసేన



**రాజమహేంద్రవరం : అఖండ భూమి**: వైసీప్ నాయకులకు బుద్దిలేదని, ప్రశాంతంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ కులాల మధ్య చిచ్చుపెట్టడానికి మాజీమంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇక్కంపూడి రాజా తదితరులు అనుచితంగా వ్యవహరిస్తున్నారని రాజమండ్రి సిటీ జనసేన ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ ధ్వజమెత్తారు. స్థానిక జనసేన సిటీ ఆఫీసులో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలంతా బాగుండాలని కోరుకుని జన నాయకుడు, తమపార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అవి అన్నారు. కందుకూరులో రెండు కులాలకు చెందిన వ్యక్తుల మధ్య ఆర్థిక లావాదేవీలకు సంబంధించి జరిగిన వివాదాన్ని, హత్యను కులాల మధ్య చిచ్చుపెట్టడానికి అంబటి రాంబాబు, జక్కంపూడి రాజా తరువాయి నన వైసీపీ నాయకులకు బుద్ధి లేదు - మొదటి పేజీ తరువాయి. శవ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించి 1 సీట్లకు పరిమితమితం చేసినా ఇంకా వైసిపి పార్టీకి బుద్ధిరాలేదని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. స్పైడర్ సినిమాలో సైకో విలన్ సూర్య క్యారెక్టర్ మాదిరిగా మాజీ ముఖ్యమంత్రి ఆగన్మోహన్ రెడ్డి క్యారెక్టర్ ఉందని ఆనుశ్రీ. విమర్శించారు. కావు కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్నప్పుడు.. జక్కంపూడి రాజాఏ ఒక్క విద్యార్థికైనా చేయూత ఇచ్చారా? ఒక విద్యార్థినైనా విదేశాలకు చదువు కోసం పంపించారా..?? అని నిలదీశారు. రాజకీయాల్లో బఫూన్ అంబటి రాంబాయి అని ఎద్దేవా చేశారు. ప్రజలు కూడా వైసీసీ నాయకుల నిజ స్వరూపాలు తెలుసుకోవాలని ఆసుశ్రీ సత్యనారాయణు కోరారు. మీడియా సమావేశంలో జనసేన నాయకులు, ఏపీ టూరిజం బోర్డు డైరెక్టర్ గంటా స్వరూపరాణి, శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం చైర్మన్ వై.వి.డి. ప్రసాద్, విన్నా వాసు, గుజ్జం శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# జక్కంపూడి శవ రాజకీయాలు తగవు

## రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

**రాజమహేంద్రవరం: అఖండ భూమి:** రాజానగరం లో రాజకీయాలు చేయలేక మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా రాష్ట్రంలో శవ రాజకీయాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆరోపించారు. మంగళవారం రాజమహేంద్రవరం లోని తన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఇప్పుడు కందకూరు సంఘటనపై శవ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజానగరం, రాజమండ్రి లో రాజకీయాలు చేస్తే ప్రజలు తనను గుర్తించడం లేదని జక్కంపూడి రాజా తమ అధినేత జగన్ ను




ప్రసన్నం చేసుకునేందుకు కందుకూరు ఘటనపై రాద్దాంతం చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం హాయంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ గా వ్యవహరించిన జక్కంపూడి రాజా ఎంతమంది కాపు విద్యార్థులకు విదేశీ విద్యను అందించారని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం హాయంలో దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన వ్యక్తి కి జక్కంపూడి రాజా తన భుజస్కంధాలపై మోయడం వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. జక్కంపూడి హాయంలో రాజానగరం లో దళితులను శిరోముండనం చేయించారని, దీనిని ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేరని అన్నారు. తాను అధికారంలోకి ఉన్నప్పుడు రాజానగరం తో పాటు రాజమండ్రి లో కూడా జక్కంపూడి రాజా ఎన్నో అరచాకాలు సృష్టించారని , ఆయన చరిత్ర ప్రజలందరికి తెలుసునన్నారు. అందుకే ప్రజలు ఆయనను ఎన్నికల్లో మట్టికరిపించారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా జక్కంపూడి రాజా వాస్తవాలను గ్రహించి రాజకీయాలు చేస్తే బాగుంటుందని హితవు పలికారు. ఈ సమావేశంలో రాజమండ్రి కార్పొరేషన్ జనసేన అధ్యక్షుడు వై. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పోలీసు అమర వీరులకు ఘన నివాళి

## సేవా స్ఫూర్తి సమాజ భద్రతకు ప్రతీకగా పోలీసుల త్యాగం

## మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి నరసింహా కిషోర్

**రాజమహేంద్రవరంబీ అఖండ భూమి**: అమరులైన పోలీసు సిబ్బందికి ఘన నివాళి అర్పిస్తూ రాజమహేంద్రవరం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన "పోలీస్ కమేమరేషన్ డే" కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి శ్రీ కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా పోలీసు అధికారి డి. నరసింహ కిషోర్ తదితరులు పాల్గొని అమరుల త్యాగాలకు పుష్పాంజలి ఘటించారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, "సమాజంలో శాంతి భద్రతలను కాపాడే కీలక బాధ్యత పోలీసులు నిర్వర్తిస్తున్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన 191 మంది అమరుల వీరోచిత సేవలను స్మరించుకోవడం గర్వకారణం. కుటుంబం కంటే ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చే మీ సేవలు అమూల్యం. రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల పట్ల నిబద్ధతతో ఉంది," అని అన్నారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, "1959 అక్టోబర్ 21న లడక్ ప్రాంతంలో చైనా దాడుల సందర్భంగా



సిఆర్పిఎఫ్ జవానులు ప్రాణత్యాగం చేశారు. ఆ సేవా స్ఫూర్తిని , వారి ప్రాణ త్యాగం ను స్మరించుకుంటూ నివాళులు అర్పించడం జరుగుతోందన్నారు. ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది ఆత్మ నిబద్ధతతో పనిచేయాలని, వారి కుటుంబ సభ్యుల సహకారం విలువైనదని గుర్తించాలి," అని తెలిపారు. సభాధ్యక్షులు ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ, "దేశ భద్రత కోసం త్యాగం చేసిన అమరుల జ్ఞాపకార్థం నిర్వహించే ఈ కార్యక్రమం ప్రతి పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకం అన్నారు. మాదక ద్రవ్యాలు, సింథటిక్ డ్రగ్స్ వంటి సామాజిక సమస్యలను ఎదుర్కోవడంలో పోలీసు వ్యవస్థ మరింత కృషి చేయాలి," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, అడిషనల్ ఎస్పీలు (అడ్మిన్) ఎన్.బి.ఎం. మురళి కృష్ణ, (లా అండ్



ఆర్డర్) ఏ.వి. సుబ్బరాజు, (ఏ ఆర్) ఎల్. చెంచి రెడ్డి, డీఎస్పీలు (ఎస్.బి) బి. రామకృష్ణ, (నార్త్ జోన్) వై. శ్రీకాంత్, (ఈస్ట్ జోన్) బి. విద్య, (సౌత్ జోన్) కిషోర్, (కొవ్వూరు) దేవకుమార్, (ఏ ఆర్) రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా అమరులైన 191 మంది పోలీసుల పేర్లు చదివి వారికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి, ప్రత్యేక ఆహ్వానితులు, తదితరులు చివరగా స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి గౌరవ వందనం అందించారు.

# చింతపల్లిలో ఘనంగా జాతీయ ఆదివాసి క్రైస్తవ సేవకుల ఐక్యవేదిక సమావేశం



**కొయ్యూరు (చింతపల్లి) అల్లూరి జిల్లా అక్టోబర్ 21(అఖండ భూమి)** చింతపల్లి పట్టణంలోని ఆదివాసీ ప్రభావిత ప్రాంత శిక్షణ కేంద్రంలో మంగళవారం నాడు జాతీయ ఆదివాసి క్రైస్తవ సేవకుల ఐక్యవేదిక సమ్మేళనం ఎంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ ఐక్యవేదిక సమావేశం సంఘ కాపరులు వి. సోమరాజు, పి. దేవిడ్, కాలేబు తిమోతి పాస్టర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలంటే క్రైస్తవులు ఒకే వేదికపైకి రావడం, పరస్పర సహకారంతో ముందుకు



సాగడం తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమానికి ఐదు మండలాల నుండి అనేక మంది క్రైస్తవ సేవకులు, విశ్వాసులు, సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై క్రైస్తవ సేవకుల ఐక్యతను స్పష్టం చేశారు. ఈ ఐక్యవేదిక సమావేశానికి జాతీయ అధ్యక్షులు కే. నిరీక్షణరావు, జాతీయ సెక్రటరీ ఎం. ఎలిషా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెక్రటరీ ఎం. కృపానిధి, తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ దైవప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో క్రైస్తవులు ముఖ్యంగా ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న సేవకులు అనేక బాధలు, అణచివేతలు ఎదుర్కొంటున్నారు. ఈ తరుణంలో మనం ఐక్యంగా ఉండటం అత్యవసరం. సంఘంలో ప్రేమ, శాంతి, సహనంతో ముందుకు అడుగులు వెయ్యాలన్నారు. ఈ సమావేశంలో పాడేరు, జి. మాడుగుల, చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు మండలాల నుండి వచ్చిన సేవకులు మరియు సంఘ సభ్యులు పాల్గొనడం జరిగిందన్నారు. ఈ సమావేశ సందర్భంగా పాడేరు, జి మాడుగుల, చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు మండలాల నుండి వచ్చిన కొందరిని మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో క్రైస్తవ సంఘ కమిటీ సభ్యులుగా నియమించినట్టు నిర్వాహకులు తెలిపారు. ఇది వారి సేవా కార్యకలాపాలకు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుందని భావిస్తున్నారు. స్థానిక క్రైస్తవ ప్రజలు ప్రార్థనలు నిర్వహించి, దేశంలో శాంతి, ఐక్యత, క్రైస్తవ సంఘం బలోపేతం కోసం దేవుని ఆశీస్సులు కోరారు. సమావేశ ఫలితంగా ఆదివాసీ క్రైస్తవుల మధ్య ఐక్యత, అవగాహన, సేవా ఉత్సాహం పెరిగే అవకాశం ఉందని విశ్వాసంతో, ఈ ఉద్యమం రాష్ట్ర స్థాయిని దాటి జాతీయ స్థాయిలో మరింత విస్తరించాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాడేరు మండల జోసెఫ్, సామ్యూల్, చింతపల్లి నుండి టి. రవి వినోద్ భూషణం జీకే వీధి జాన్ పాల్ యేసురాజు తిమోతి, కొయ్యూరు మండలానికి చెందిన జోసెఫ్ గాబ్రియేల్ తదితరులు పాల్గొన్నారు.

# పెరాల్సిస్ తో బాధపడుతున్నాం దొరడ్ల సత్యం కుటుంబానికి టీడీపీ నాయకుల ఆర్థిక సాయం





**పుల్లల చెరువు అఖండ భూమి అక్టోబర్ 21న్యూస్:** పుల్లలచెరువు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నివసిస్తున్న దొరడ్ల సత్యం కుటుంబం పేదరికంతో పాటు పెరాల్సిస్ తో వివిధ ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వారి పరిస్థితిని గమనించిన టీడీపీ పుల్లలచెరువు పట్టణ అధ్యక్షుడు మేడికొండ అనిల్‌కుమార్ మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు. సత్యం కుటుంబానికి రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్ ,పట్టణ అధ్యక్షుడు మేడికొండ అనిల్‌కుమార్ మాట్లాడుతూ, "పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గమనించి, టీడీపీ తరపున ఎల్లప్పుడూ సహాయహస్తం అందిస్తాం. ఇలాంటి బాధిత కుటుంబాలకు భవిష్యత్తులో కూడా మరిన్ని సహాయాలు అందేలా కృషి చేస్తాం," అన్నారు. విధంగా "సమాజంలో సేవ చేయడం టీడీపీ నాయకుల కర్తవ్యం. ప్రజల పట్ల మనసు ఉండాలి, అప్పుడు పార్టీ బలం పెరుగుతుంది," అన్నారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షుడు కొలుకులూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు కొలుకులూరి కుమార్,గ్రామ సర్పంచ్ ఓబులేష్, ఎస్సీ పాలెం టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సత్యం కుటుంబ సభ్యులు ఈ సాయం అందించినందుకు టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గోకవరం వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగుల సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా

## ఏ.పి.ఎన్.జి.జి.ఓ కోరుకొండ యూనిట్ ఆధ్వర్యంలో 25మంది ఉద్యోగులు సభ్యత్వం పొందారు




**గోకవరం, అక్టోబర్ 21బీ(అఖండ భూమి న్యూస్)** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ నాన్-గెజిటెడ్ గవర్నమెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏ.పి.ఎన్.జి.జి.ఓ) కోరుకొండ యూనిట్ ఆధ్వర్యంలో ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఏ.పి.ఎన్.జి.జి.ఓ జిల్లా నాయకులు డి. చటర్జీ మరియు కోరుకొండ యూనిట్ ఇన్‌చార్జ్ ఎం. ఝాన్సీ ప్రధాన అతిథులుగా హాజరై, సంఘం కార్యకలాపాలు, లక్ష్యాలు మరియు ఉద్యోగుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. డి. చటర్జీ మాట్లాడుతూ, ఉద్యోగుల ఐక్యతే సంఘ బలం అని, ప్రభుత్వ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సేవా నిబంధనల మెరుగుదల కోసం ఎన్‌జి.జి.ఓ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. సంఘంలో చేరడం ద్వారా ప్రతి ఉద్యోగి తన హక్కుల సాధనలో భాగస్వామి అవుతాడని ఆయన అన్నారు. ఇన్‌చార్జ్ ఎం. ఝాన్సీ మాట్లాడుతూ, సభ్యత్వం పొందిన ఉద్యోగులు సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, సహచర ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తోడ్పడాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బంది 25మంది సభ్యత్వ నమోదు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఆరోగ్య సిబ్బంది, వైద్యులు, సంఘ నాయకులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా ఒకరి మృతి ముగ్గురికి తీవ్ర గాయాలు

## తీవ్ర గాయాలు అయిన వ్యక్తిని నర్సీపట్నం తరలింపు





**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 21 అఖండభూమి:** ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెందగా మరో ముగ్గురుకు తీవ్ర గాయాలైన సంఘటన కొయ్యూరు మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి . అనకాపల్లి జిల్లాగొలుగొండ మండలం కృష్ణా దేవి పేట గ్రామానికి చెందిన మారే అప్పారావు (50) మురగాడ కొండబాబు ( 55) వెలుచూరి బుచ్చయ్య (60) రీముల చిన్న(25) ఇంటి అవసరాల నిమిత్తం వంటచేరుకు కు ఎర్ర బంద సమీప అటవీ ప్రాంతానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో చింతపల్లి



కొయ్యూరు మండల సరిహద్దు ప్రాంతమైన ఏనుగు రాయి వద్ద ఆటో బ్రేకులు ఫెయిల్ అయి బోల్తా పడింది. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న రీముల చిన్న (25) అక్కడికక్కడ మృతి చెందగా మిగిలిన ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు కుటుంబ సభ్యులు గాయాల పాలైన ముగ్గురు వ్యక్తులను వైద్య సేవలు నిమిత్తం కృష్ణ దేవి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రాథమిక వైద్య సేవలు అందించి పరిస్థితి విషమంగా ఉన్న మారే అప్పారావును నర్సీపట్నం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ సంఘటన స్థలాన్ని తన సిబ్బందితో సందర్శించి కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం తరలించిదర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# పాలుట్ల గిరిజన గూడెంలో..ఉచిత వైద్య శిబిరం



**యర్రగొండపాలెం అఖండ భూమి:** మండలంలోని దట్టమైన నల్లమల ఆటవీ ప్రాంతంలో గల పాలుట్ల,ఇష్టకామేశ్వరి గిరిజన గూడెంలో మంగళవారం పాలుట్ల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ కోట నాయక్ చెంచు గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జ్వరాలతో బాధ పడుతున్న వారికి ప్రత్యేక చికిత్సలు చేశారు. చిన్నారులకు, గర్భిణులకు రోగ నిరోధక టీకాలు వేశారు. రక్తహీనతతో బాధ పడుతున్న వారికి ఐరన్ టాబ్లెట్లు, టానిక్ లు, ప్రొటీన్ పౌడర్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నాయక్ మాట్లాడుతూ ఇటీవల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడుకోవాలని సూచించారు. ప్రస్తుత సీజన్లో లో ప్రబలే వ్యాధుల పట్ల చెంచు గిరిజనులకు అవగాహన కల్పించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో షేక్ భాష, చంద్రమోహన్,విజయ భాస్కర్,అశోక్ నాయక్, జానారెడ్డి,మాధవి లత,కొండయ్య,వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

## యర్రగొండపాలెం ఎస్సై పి చౌడయ్య




**యర్రగొండపాలెం అఖండ భూమి**: యర్రగొండపాలెం పట్టణంలో పోలీస్ అమర వీరుల సంస్కరణ దినోత్సవాన్ని మంగళవారం యర్రగొండపాలెం ఎస్సై పి చౌడయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమరులైన పోలీసులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్సై పి చౌడయ్య మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన వారిని స్మరించుకోవడం మనందరి కర్తవ్యమన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం,శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా దేశంలో ఈ ఏడాది ఎంతోమంది పోలీసులు అశువులు బాశారన్నారు. పోలీసుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. విధి నిర్వహణలో ఎన్నో కష్ట నష్టాలు ఎదురైనా వాటిని ఎదుర్కొని సేవచేస్తున్న పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచ మంతటా నిద్రలో ఉంటే పోలీసులు మేల్కొని శాంతి భద్రతల పరిరక్షణకు ఎండా, వాన, పగలు, రాత్రి అని తేడా లేకుండా పనిచేస్తున్నారని కొనియాడారు. పోలీసుల త్యాగాన్ని గుర్తించి ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు.ముందుగా నలంద హై స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్లో మానవహారం చేశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం పోలీస్ సిబ్బంది,నలంద హై స్కూల్ విద్యార్థుల పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపిపి కప్పల సునీల్ కుమార్.



**ఆలమూరు, అక్టోబర్ 21(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనాను మండల కేంద్రమైన ఆలమూరు గ్రామానికి చెందిన రామచంద్రపురం జిల్లా కోర్ట్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్(ఏపిపి) కప్పల సునీల్ కుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అమలాపురం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రాహుల్ మీనాకు ఆయన బొకే అందించారు. ఇటీవల జిల్లా కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా బాధ్యతలు చేపట్టిన సునీల్ కుమార్ జిల్లా అధికారులను మర్యాద పూర్వకంగా కలుస్తున్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చంద్రశేఖర్



**పుల్లలచెరువు అఖండ భూమి అక్టోబర్ 21 న్యూస్:** దీపావళి పండుగ సందర్భంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా దీపావళి వేడుకలను జరుపుకున్న వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. "దీపావళి వెలుగులు ప్రతి ఇంటిని ఆనందంతో, సంతోషంతో నింపాలని, ప్రజల జీవితాల్లో శాంతి, సౌభాగ్యం నిండాలని మనసారా కోరుకుంటున్నాను" అన్నారు. అలాగే చీకటిని పారదోలుతూ చెడు మీద గెలిచిన మంచిని గుర్తు చేసుకుంటూ దీపావళి పండుగను జరుపుకుంటాం. చిన్న పెద్దా తేడా లేకుండా కొత్తబట్టలు, పిండి వంటలు, కాంతులు విరజిమ్మే టపాసులు, అందమైన దీపాలతో వెలిగిపోయే ఇళ్లతో యావత్ భారతదేశం సంబరాల్లో మునిగిపోతుంది. ఈ పండుగ వేళ దీపాల కాంతుల నడుమ దీపావళి రోజున లక్ష్మీదేవిని పూజించడం ప్రధాన ఆచారం. లక్ష్మీదేవి సిరిసంపదలు, ఐశ్వర్యానికి ప్రతీక. భక్తులు ఇంతటి విశిష్టమైన అద్వితీయ క్షణాల వేళ మీ ఆత్మీయులకు, బంధుమిత్రులకు దీపావళి పండుగ ( 2025)న శుభాకాంక్షలు . అన్నారు.

## శంఖవరంలో విధ్యుత్ షార్ట్ షర్క్యూట్ తో చెప్పుల దుకాణం దగ్ధం



**శంఖవరం: అక్టోబర్ 21 (అఖండ భూమి న్యూస్)** మండల కేంద్రం శంఖవరంలోని మెయిన్ రోడ్డులో గల చెప్పుల దుకాణం సోమవారం విధ్యుత్ షార్ట్ షర్క్యూట్ తో దగ్ధమయ్యింది. స్థానిక బిజెపి నేత పడాల జోగిరాజు (నానాజీ)కు చెందిన చెప్పుల దుకాణం దీపావళి పండుగ రోజు కావడంతో సాయంత్రం షాపు మూసివేసారు. రాత్రి 8 గంటల సమయంలో షాపులో నుండి పొగలు రావడాన్ని స్థానికులు గుర్తించి, దుకాణం యజమాని నానాజీకు సమాచారం అందించారు. వెంటనే నానాజీ వచ్చి చూసే సరికి విధ్యుత్ తీగలు మండుతూ చెప్పులకు మంటలు వ్యాపించాయి. తక్షణమే స్థానికులు సహాయంతో మంటలను అదుపు చేసారు. ఈ ప్రమాదంలో సుమారు 2 లక్షల రూపాయిల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు దుకాణం యజమాని నానాజీ వాపోయాడు. ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ ప్రమాద సమాచారాన్ని తెలుసుకుని ఘటన ప్రాంతాన్ని పరిశీలించి, బాధితుడు నానాజీ నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితుడు నానాజీకు ప్రభుత్వం నుండి సహాయమందేలా చర్యలు తీసుకుని ఆదుకుంటామని సురేష్ హామీనిచ్చారు.

## సాంఘిక సంక్షేమ శాఖ బాలుర, బాలికల హాస్టల్స్ లో దీపావళి సంబరాలు నిర్వహించిన టిడిపి నాయకులు

హాస్టల్లో పిల్లలందరికీ దీపావళి టపాసులు, స్వీట్స్ పంపిణీ చేసిన మండల టిడిపి అధ్యక్షులు జీ నుమణి బాబు





**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 21:** స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ బాలుర హాస్టల్, బాలికల హాస్టల్ నందు జగ్గంపేట టౌన్ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబు సమకూర్చిన దీపావళి టపాసులు, స్వీట్స్ విద్యార్థిని విద్యార్థులందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు, రాంబాబు, మూర్తి తదితరులు మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా హాస్టల్లోను విద్యార్థులందరికీ టపాసులు సమకూర్చాలని జీను మణి బాబును హాస్టల్ వార్డెన్ ప్రభాకర్ ఫోన్ చేసి కోరడం వెంటనే స్పందించిన మణిబాబు స్వీట్స్, టపాసులు తీసుకునే నాయకులతో కలిసి హాస్టల్లో పంపిణీ చేయడం జరుగుతుందని పాంద్రంగి రాంబాబు అన్నారు. మణి బాబు మాట్లాడుతూ మీ అందరి కళ్ళల్లో ఆనందం చూడ్డానికి ఈరోజు నేను ఈ కార్యక్రమం చేపట్టానని ప్రతి ఒక్కరూ ఆనందంతో తగిన జాగ్రత్తలు తీసుకుని టపాసులు వెలిగించుకోవాలని మణిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పాంద్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, రాయి సాయి, వేలిశెట్టి బుజ్జి, కోడూరి రమేష్, బాలాజీ రెడ్డి, హరి గోపాల్, హాస్టల్ వార్డెన్స్ ప్రభాకర్, రోజా తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ పేదలకు ఉచిత భోజనం అందించిన ఈవారం దాతఐశ్వర్య ఎంటర్ప్రైజెస్ అధినేత కందుల వీరబాబుభువనేశ్వరి దంపతులు



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్20:** స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు ఈ వారం జగ్గంపేట గ్రామానికి చెందిన ఐశ్వర్య ఎంటర్ప్రైజెస్ అధినేత కందుల వీరబాబు భువనేశ్వరి దంపతుల ఆర్థిక సహాయంతోపేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగాటిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు పురస్కరించుకుని మా బాబాయి పిన్ని కందుల వీరబాబు భువనేశ్వరి దంపతుల ఆర్థిక సహాయంతో అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించామని, తొందరలోనే జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ భవనం పూర్తయిందని పేదలకుకడుపునిండా అన్నం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, పాంద్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రాయిసాయి, వేములకొండ జోగారావు, మారిశెట్టి రాధా, దాపర్తి సీతారామయ్య, నండ్ల చిరంజీవి, యల్లమిల్లి సీఎం, దేగల సత్తిబాబు, తుమ్మల కిషోర్, అల్లు అంజిబాబు, ఎండి కాజా, దుర్గపు ప్రకాష్, పత్తి భీమేశ్వరరావు, పుర్రె వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల అన్న ప్రసాద వితరణకు పథకానికి విరాళం



**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 21:** శ్రీశైలం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్ల అన్న ప్రసాద వితరణ పథకానికి,కె. వెంకటేశ్వర్లు,పల్నాడువారు అన్నప్రసాద వితరణ పథకానికివిరాళంరూ. 1,00,116 /- లనుఅందజేశారుఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె.అయ్యన్నకుఅందజేయడం జరిగిందిదాతకుతగురశీదుప్రసాదాలు, శేషవస్త్రంఅందజేయబడ్డాయి.

## శ్రీశైల దేవస్థానంలోఆకాశ దీపం



**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 21:** శ్రీశైల దేవస్థానంలో పాడ్యమి ఘడియలు రావడంతో ఆలయ ప్రాంగణంలో ఆకాశదీపం వెలిగించబడింది. కాగా కార్తికమాసం ముగింపు వరకు కూడా ప్రతిరోజూ ఈ దీపాన్ని వెలిగించడం జరుగుతుంది. ఆలయ ప్రధాన ధ్వజస్తంభానికి పై భాగమున ఈ ఆకాశదీపం నెలకొల్పడం జరిగింది. అదేవిధంగా ప్రతిరోజు కూడా ధ్వజస్తంభం వద్ద ఈ ఆకాశదీపం వెలిగించడం జరిగింది. కాగా ఈ సాయంత్రం ఈ ఆకాశదీప ప్రజ్వలనకు ముందుగా అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని గణపతి పూజ జరిపించబడింది. అనంతరం దీపప్రజ్వలన, దీపారాధన జరిపించబడింది. ఈ ఆకాశదీపాన్ని వెలిగించినా, చూసినా సకల పాపాలు నశించి అనంతపుణ్యం కలుగుతుందని, వ్యాధులు తొలగి ఆయురారోగ్యాలు చేకురుతాయని చెప్పబడింది. అని కార్య నిర్వహణ అధికారి యం.శ్రీనివాసులు తెలిపారు

# అమరవీరులైన పోలీస్ త్యాగాలను మరువలేని

పోలీస్ అమరవీరుల త్యాగాలే స్ఫూర్తి

పుల్లలచెరువు ఎస్సై ఎల్ సంపత్ కుమార్





**పుల్లలచెరువు అఖండ భూమి అక్టోబర్ 21న్యూస్:** పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సై సంపత్ కుమార్ , ఆధ్వర్యంలో పోలీసుల అమరవీరుల సమస్మరణ దినోత్సవనీ మంగళవారం ఎస్ ఐ ఎల్ సంపత్ కుమార్ ఘనంగా నిర్వహించారు. అమరులైన పోలీసులకి నివాళులర్పించారు. అలాగే విద్యార్థుల తో ర్యాలీ నిర్వహించారు. పోలీసు అమరవీరు సంస్మరణ దినం సందర్భంగా పోలీసులు మరియు విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని పోలీస్ లు అమరవీరుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్సై ఎల్ సంపత్ కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన వారిని స్మరించుకోవడం మనందరి కర్తవ్యమన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం,శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా దేశంలో ఈ ఏడాది ఎంతోమంది పోలీసులు అశువులు బాశారన్నారు. పోలీసుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. విధి నిర్వహణలో ఎన్నో కష్ట నష్టాలు ఎదురైనా వాటిని ఎదుర్కొని సేవచేస్తున్న పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచ మంతటా నిద్రలో ఉంటే పోలీసులు మేల్కొని శాంతి భద్రతల పరిరక్షణకు ఎండా, వాన, పగలు, రాత్రి అని తేడా లేకుండా పనిచేస్తున్నారని కొనియాడారు. పోలీసుల త్యాగాన్ని గుర్తించి ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు విద్యార్థుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పోలీసు అమరవీరుల సంరక్షణ స్ఫూర్తి అనేది కేవలం ఒక నినాదం మాత్రమే కాదు, అది దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన వీరుల త్యాగాలను గౌరవించడం తో పాటు, వారి కుటుంబాలకు అండగా నిలబడాలనే నిబద్ధతను తెలియజేస్తుంది. పోలీసుల త్యాగాలే ఈ స్ఫూర్తికి ప్రధాన ఆధారం. పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేని పోలీసులు మరియు ఇతర అధికారుల సమన్వయంతోనే ప్రజలకు మంచి పాలన అందించగలమని శాంతి భద్రతల విషయంలో పోలీసుల కృషి ఎంతో దాగి ఉందని పోలీస్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎల్ సంపత్ కుమార్ పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

# ఉరితాళ్ళతో ఆదివాసిలు అందోన

అసంపూర్తిగా నిలిచిన రోడ్డు పనులు

కాంట్రాక్టర్లకు చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని డిమాండ్





**దేవరాపల్లి, అఖండ భూమి న్యూస్:** అనకాపల్లి జిల్లా,దేవరాపల్లి మండలం పరిధిలో గల వాలాబు పంచాయతీలో అసంపూర్తిగా నిలిచి పోయిన రోడ్లు, బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు,చేసిన పనులకు వెంటనే బిల్లులు చెల్లించాలని,మంగళవారం వాలాబు పంచాయతీ లోని కోడాపల్లి రామాన్నపాలెం బుచ్చంపాలెం పూలగరువు గ్రామాలకు చెందిన ఆదివాసి గిరిజనులు రామాన్నపాలెం గెడ్డ వద్ద మెడకు ఉరి తాళ్ళు బిగించు కుని వినూత్న రీతిలో పెద్దఎత్తున ఆందోళన చేసారు విరిగి మద్దతుగా వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి వెంకన్న పల్గొని మాట్లాడారు, ఉప ముఖ్య మంత్రి పంచాయతీ (పంచాయతీ రాజ్ శాఖ మంత్రి) పవన్ కల్యాణ్ దయవల్ల పల్లి పండుగ నిదులతో చేసిన పనులకు సంవత్సరం నుంచి బిల్లులు చెల్లింపులు జరగక చేసిన పనులు అసంపూర్తిగా నిలిచి పోయి గిరిజనులు, కాంట్రాక్టర్లు ఉరితాళ్ళే శరన్యమని బావి స్తున్నారని తెలిపారు,వాలాబు పంచాయ తీలో పూలగ రువు, రామాన్న పాలెం,బుచ్చం పాలెం,బోడ్డగుమ్మి,కోనాం, కోడాపల్లి,బొర్ర చింత, తుమ్మలపాలెం గ్రామాలకు సుమారుగా 10 కోట్లు విలువ గల రోడ్లు పనులు చేస్తే కాంట్రాక్టుర్లుకు కేవలం ఒక కోటి డబ్బై లక్షలు రూపాయలు మాత్రమే మంజూరు చేసారని అన్నారు దీంతో దింతో కాంట్రాక్టర్లుకు బిల్లులు రాక ఎక్కడ పనులు అక్కడె అసంపూర్తిగా నిలిపేసారని అగ్రహం వ్యక్తం చేశారు ఇది కేవలం కూటమి ప్రభుత్వం యెక్క అసమర్థత వల్లేనని అగ్రహారం వ్యక్తం చేశారు, వీరబద్రిపేటకు 84 లక్షలతో బిటి రోడ్డు మంజూరు అయితే ఎర్త్ వర్క్ చేసి అసం పూర్తిగా రోడ్డు నిలిచి పోయిందని తెలిపారు,నేరెళ్ళపూడి బోడి గరువు మదన గరువు గ్రామాలకు 1,90 కోట్లుతో మంజూరు అయిన రోడ్లు అసంపూర్తిగా నిలిచి పోవడం జరిందన్నారు ఈసంవత్సరం వర్షాలు ఎక్కువగా పడడంతో గిరిజనులు,ముసలి వారు చిన్న పిల్లలు నిత్యవసర వస్తువులు104,108 వంటి వాహనాలు గ్రామాల్లోకి రాక వైద్యం సక్రమంగా అందక గర్బిని స్త్రీలు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్త చేసారు ప్రశ్నించ డానికి పార్టీ పెట్టాను,తోక్కినారా తీస్తానని వింత ఉపన్యాసాలు చేప్పిన ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ వంటి కీలక శాఖలకు పవన్ కల్యాణ్ మంత్రి అయ్యాక రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా బ్రష్టు పట్టించేసారని తెలిపారు,పల్లె పండుగ పేరు చేప్పి అట్టహాసంగా పనులు ప్రారంభించి కాంట్రాక్టర్లు మేడపై కత్తి పెట్టి పునులు చేయించి చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా కాంట్రాక్టర్లు ఉరితాళ్ళు పట్టుకుని తిరిగే పరిస్థితికి ప్రభుత్వ తీసుకు వచ్చిందన్నారు సంవత్సరం కాలం గడుస్తున్నా నిధులు విడుదల కాక కాంట్రాక్టర్లు అసంపూర్తి గానే పనులు నిలిపి వేశారని అన్నారు. అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా రూ,,143 కోట్లు పనులు చేస్తె రూ. 11 కోట్లు మాత్రమే విడుదల చేయడం దుర్మార్గమన్నారు, జిల్లాలో 166 కిలోమీటర్ల పొడవున 1,354 రోడ్లు పల్లె పండుగలో నిర్మించిన సీసీ రోడ్లు పనులకు ఇప్పటి వరకు బిల్లులు చెల్లించ లేదన్నారు, రూ. 132 కోట్లు వరకు పెండింగ్లో ఉన్నాయని మండి పడ్డారు,ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ కింద 189 కిలోమీటర్ల పొడవు గల 1,734 రోడ్డు నిర్మాణ పనులు మంజూరయ్యాయని ఈపనులు అన్ని పంచాయతీ రాజ్ ఇంజినీర్ల పర్య వేక్షణలో జరిగాయని పేర్కొన్నారు,ఉపాధి హామీ పథకం కాబట్టి బిల్లులు త్వరగా బిల్లులు మంజూరవుతాయన్న ఉద్దేశంతో కాంట్రాక్టర్లు పోటీ పడి మరీ గ్రామాల్లో పనులు చేపట్టారని తెలిపారు అయినప్పటికీ బిల్లులు రాలేదని వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని వాలాబు చింతలపూడి పంచాయతీల్లో అసంపూర్తిగా నిలిచి పోయిన పనులు పూర్తి చేయాలని చేసిన పనులకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేసారు, ఈ కార్యక్రమంలో డి. శంకర్ రావు,ఎరకయ్య కె. ఈశ్వరావు,కె. పైడితల్లి, సిహెచ్. లక్ష్మణ,డి,నూకాలు, సిహెచ్. చిన దేముడు, మామిడి దేముడు, ఇ.గోపాలుడు,బి,నాగేశ్వరరావు, కె, రాముడు,కె,దేముడు, సిహెచ్ రాంబాబుతో పాటు ఆదిక సంఖ్యలో గిరిజనులు, మహిళలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలి

నాలుగు రోడ్ల రహదారి ఆరు లైన్లుగా అభివృద్ధిపై సమీక్ష

తూర్పు గోదావరి జిల్లా పరిధిలో 11 కి.మీ. పనులపై సమీక్ష

సమీక్ష లో ప్రజా ప్రతినిధులు మెరుగైన

సూచనలను చెయ్యడం జరిగింది


ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి





**రాజమహేంద్రవరం అఖండ భూమి:** రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధి దేశ ఆర్థిక ప్రగతికి ప్రతిబింబమని, జాతీయ రహదారుల విస్తరణ ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు. 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదిత పనులను, గౌరవ ప్రజా ప్రతినిధులు వెల్లడించిన అంశాలను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మంగళవారం రాజమహేంద్రవరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అనకాపల్లి%-%అన్నవరం%-%దివాన్ చెరువు సెక్షన్‌లోని ఎన్ హెచ్, 16 రహదారిని ఆరు లేన్ల పాక్షిక యాక్సెస్ నియంత్రిత హైవేగా విస్తరించే పనుల పురోగతిపై ఆమె సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా , ఎన్ హెచ్ ఎ ఐ, కన్సల్టెన్సీ సంస్థలు, జిల్లా అధికారులు, సంబంధిత విభాగాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పురంధరేశ్వరి మాట్లాడుతూ "ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రహదారి సామర్థ్యాన్ని పెంచే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. అనకాపల్లి %-% దివాన్ చెరువు సెక్షన్ 6-లేన్ల విస్తరణ ప్రాజెక్ట్ తూర్పు గోదావరి, కాకినాడ, అనకాపల్లి జిల్లాల ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. రహదారుల ద్వారా పారిశ్రామిక, వాణిజ్య రంగాలు ఉత్సాహాన్ని పొందడంతో పాటు ప్రయాణ సమయం తగ్గి ఆర్థిక లాభాలు కలుగుతాయి" అని ఆమె పేర్కొన్నారు. 2027 పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని, రహదారి పనులు వేగవంతం చేయాలని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి సూచించారు. శాఖల సమన్వయాన్ని వేగవంతం చేయాలి" అని ఆమె పేర్కొన్నారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను, ప్రజా ప్రతినిధుల సూచనలు పరిగణనలోకి తీసుకుని సమతుల్యమైన అలైన్‌మెంట్ తుది రూపు ఇవ్వాలని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి అధికారులకు సూచించారు. ఆవ రోడ్డు, జె ఎన్ రోడ్డు వద్ద అండర్ పాస్ రోడ్డు, ధవళేశ్వరం ప్రాంతంలో పనులు కోసం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి కొన్ని ప్రతిపాదనలు ఇవ్వడం జరిగిందని ఎంపీ సమావేశంలో తెలియ చేశారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, "తూర్పు గోదావరి జిల్లా పరిధిలో సుమారు 11 కిలోమీటర్ల పొడవున ఈ జాతీయ రహదారి విస్తరించ నుందన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా, భూసేకరణ, పునరావాస ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేస్తాం అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్ హెచ్ ఏ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.కృష్ణమూర్తి ప్రాజెక్ట్‌కు సంబంధించిన సమగ్ర వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రాజెక్ట్ మొత్తం 160.245 కి.మీ. పొడవున కొనసాగనుందని, ఇందులో తూర్పు గోదావరి జిల్లా భాగం రాజానగరం మండలం పరిధిలోని ఈస్ట్ గణుగూడెం, కలవచెర్ల, రాజానగరం, జగన్నాధపురం, వెంకటాపురం, నరేంద్రపురం, వెలుగుబండ గ్రామాల గుండా సాగుతుందని చెప్పారు. దివాన్ చెరువు వద్ద ప్రాజెక్ట్ ముగుస్తుందని, ప్రధాన జంక్షన్ల వద్ద ప్రమాద నివారణ చర్యల భాగంగా లైట్ వెహిక్యులర్ అండర్ పాస్‌లు, వాహన అండర్ పాస్‌లు, సురక్షిత క్రాసింగ్ మార్గాలు ప్రతిపాదించ బడ్డాయని వివరించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి సమావేశంలో చక్రద్వారబంధం, వెలుగుబండ ప్రాంతాలకు వెళ్ళే రహదారి మార్గాలపై తీసుకోవలసిన జాగ్రత్తలు , నిర్మాణాల ప్రతిపాదనలు పై స్పష్టంగా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలు తెలియజేశారు. గామన్ బ్రిడ్జి నుంచి వచ్చే వాహనాలు రాజమండ్రి లో ప్రవేశించే క్రమంలో రాజానగరం, రాజమండ్రి వైపు ప్రత్యామ్నాయ రహదారి అనుసంధాన మార్గం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజానగరం రాజమహేంద్రవరం కు సంబంధించిన జీరో పాయింట్, బ్లాక్ స్పాట్లు, కల్వర్ట్ పనుల నాణ్యత, మోరంపూడి ఫ్లైఓవర్ లైటింగ్, మ్యాజిక్ డ్రైన్స్ వంటి అంశాలపై కూడా దృష్టి సారించాలన్నారు. గౌరవ ప్రజా ప్రతినిధులు చేసిన ప్రతిపాదనలు పరిగణన లోనికి తీసుకుని పుష్కరాలకు ముందు అవసరమైన సదుపాయాలు పూర్తిచేయాలన్నారు. , భద్రతా ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు పనులు అత్యుత్తమ నాణ్యతతో పూర్తి చేయాలని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, అడిషనల్ ఎస్పీ ఏ.వి. సుబ్బరాజు, జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, టెక్నికల్ మేనేజర్ వి.వి. రామకృష్ణ, సల్మాన్ అన్సారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే. భాస్కర్ రెడ్డి, మేనేజర్ గోదావరి గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ పి. శ్రీకాంత్, పిసిబి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎం. శంకరరావు, జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ ఆర్. సత్యనారాయణ, ఏపీ ట్రాన్స్‌కో ఎస్.ఈ. టి. తిలక్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్.ఈ. ఎస్‌బివి రెడ్డి, ఎడి మైన్స్ బి. లక్ష్మీనారాయణ, పి.ఆర్. ఎస్.ఈ. బాలకృష్ణ మరియు ఇతర శాఖల అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలదేవస్థానంలోనందీశ్వరస్వామికి విశేషపూజ





**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 21:** లోక కల్యాణం కోసం దేవస్థానం ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి శనగల బసవన్న స్వామివారికి విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియుత్రయోదశి రోజున దేవస్థానసేవగా సర్కారీసేవగా ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు,వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదనసమర్పించబడు తోంది అని శ్రీశైలం దేవస్థానం కార్య నిర్వహణ అధికారి యం శ్రీనివాసులు తెలిపారు

## శ్రీశైల దేవస్థానంలోశ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలం అఖండభూమి న్యూస్ అక్టోబర్ 21:** శ్రీశైలం దేవస్థానంలోకకల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి కుమారస్వామి వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి శ్రీశైల దేవస్థానం కార్య నిర్వహణ అధికారి యం శ్రీనివాసులు తెలిపారు.

# శ్రీశైల దేవస్థానం లోకార్తీకమాసోత్సవాల ఏర్పాట్లసమీక్ష





**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 21:** శ్రీశైల దేవస్థానంఅక్టోబరు 22 నుంచి నవంబరు 21 వరకు కార్తీకమాసోత్సవాలుకార్తీకమాసోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు ప్రణాళికబద్ధంగా క్యూలైన్ల నిర్వహణలి పాతాళగంగ వద్ద పుణ్యస్నానాలకు తగు ఏర్పాట్లు భక్తులు కార్తీకదీపారాధనలు చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తరమాడవీధిలో మరియు గంగాధర మండపం వద్ద అవసరమైన ఏర్పాట్లు కార్తీకమాసమంతా కూడా ఆర్జిత అభిషేకాలు గర్భాలయ మరియు సామూహిక అభిషేకాలునిలుపుదల యం. శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి అక్టోబరు 22 నుంచి నవంబరు 21 వతేదీ వరకు కార్తీకమాసోత్సవాలు నిర్వహింపబడనున్నాయి. ఈ సందర్భంగా కార్తీకమాసోత్సవాల ఏర్పాట్లను ఈ రోజు 21.10.2025 కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావు సమీక్షించారు. ఈ సమావేశంలోఉభయదేవాలయాల ప్రధానార్చకులు, అధ్యాపక, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్. రమణమ్మ, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం. నరసింహారెడ్డి, అన్ని శాఖల అధిపతులు, వివిధ విభాగాల పర్యవేక్షకులు, సంబంధితసిబ్బంది పాల్గొన్నారు. ఈ సమీక్షలో భక్తులకు దర్శనం ఏర్పాట్లు, మంచినీటిసరఫరా,పాతాళగంగలో పుణ్యస్నానాలకు ఏర్పాట్లు, భక్తులు తలనీలాలు సమర్పించేందుకు కల్యాణకట్టలో ఏర్పాట్లు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వైద్యఆరోగ్యసేవలు, వాహనాల పార్కింగ్, పారిశుద్ధ్యం ఏర్పాట్లు మొదలైన అంశాల గురించి కార్యనిర్వహణాధికారి పలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అదేవిధంగా కార్తీకమాసంలో ప్రతీసోమవారం మరియు కార్తీకపౌర్ణమిరోజున జరిగే పుష్కరిణి హారతి, లక్షదీపోత్సవం, పౌర్ణమినాటి జ్వాలాతోరణోత్సవం, అక్టోబరు 31వ తేదీన జరిగే కృష్ణమ్మహారతి, నవంబరు 14న జరిగే కోటి దీపోత్సవం, నవంబరు 18వ తేదీన జరిగే తెప్పోత్సవం ఏర్పాట్లను కూడా కార్యనిర్వహణాధికారివారు సమీక్షించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ ప్రతీరోజు వేకువజామున 3గంటలకు ఆలయ ద్వారాలు తెరచి ప్రాత:కాలసేవలను జరిపించిన అనంతరం వేకువజామున గం. 4.30ల నుంచి సాయంత్రం గం. 4.00ల వరకు దర్శనాలను కొనసాగించాలన్నారు. అదేవిధంగా తిరిగి సాయంత్రంగం.5.30లనుంచి రాత్రి గం. 10.30ల వరకు కూడా దర్శనాలను కొనసాగాలన్నారు. కాగా సాధారణ భక్తుల సౌకర్యార్థం కార్తీకమాసమంతా కూడా గర్భాలయ అభిషేకాలను మరియు సామూహిక అభిషేకాలను పూర్తిగా నిలుపుదల చేయడం జరిగిందన్నారు. కార్తికమాసంలో శని,ఆది,సోమవారాలు మరియు పర్వదినాలలో 16 రోజులపాటు అమ్మవారి అంతరాలయంలో నిర్వహించు కుంకుమార్చనలు ( రూ. 1000/- రుసుము) కుంకుమార్చనలను ఆశీర్వచన మండపంలో నిర్వహించాలన్నారు. రుద్రహోమం, చండీహోమం, సాక్షిగణపతిహోమం, నిత్యకల్యాణం మొదలైన ఆర్జిత సేవలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. కాగా క్యూలైన్లలో ఎటువంటి తొక్కిసలాటలు లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.క్యూకాంప్లెక్సులో అల్పాహారం, బిస్కెట్లు, మంచినీటిని నిరంతరం అందిస్తుండాలన్నారు. పర్వదినాలలో క్యూలైన్లలో వేడిపాలను కూడా అందజేయాలన్నారు. ప్రతీరోజు కూడా ఉదయం గం. 10.45ల నుంచే అన్నప్రసాదవితరణను ప్రారంభించాలన్నారు. సాయంత్రం గం. 7.00ల నుంచి భక్తులకు అల్పాహారం అందజేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న 7 ప్రసాదాల విక్రయకేంద్రాలకు అదనంగా రద్దీని బట్టి మరో 3 లేదా 4 కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకుని లడ్డు ప్రసాదాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కార్తీకమాసంలో భక్తులు పుణ్యస్నానాలకు ప్రాధాన్యత ఇస్తున్న కారణంగా పాతాళగంగ వద్ద అవసరమైన ఏర్పాట్లన్నీ కూడా పకడ్బందీగా ఉండాలన్నారు. పాతాళగంగ వద్ద శౌచాలయాల నిర్వహణ, పారిశుద్ధ్యం, అదనపు లైటింగ్ ఏర్పాట్లు, ఈత నిపుణుల ఏర్పాట్లు మొదలైన అన్నీ కూడా ఎటువంటి లోటు లేకుండా ఉండాలన్నారను. భక్తులు సమాచారం తెలుసుకునేందుకు అవసరమైన అన్నీ ప్రదేశాలలో కూడా మరిన్ని సూచికబోర్డులు ఉండాలన్నారు. ఆలయ ఉత్తరమాడవీధిలోనూ మరియు ఆలయ ముందుభాగంలోని గంగాధర మండపం వద్ద భక్తులు కార్తీక దీపరాధనకు తగు ఏర్పాట్లు వుండాలన్నారు. కార్తీకమాసంలో నిర్వహించబడే లక్షదీపోత్సవం, పుష్కరిణి హారతి కార్యక్రమాలను, జ్వాలాతోరణోత్సవాన్ని, కృష్ణమ్మహారతి కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం నూతనంగా ప్రవేశపెట్టిన కోటిదీపోత్సవం మరియు తెప్పోత్సవ కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికబద్ధమైన ఏర్పాట్లు ఉండాలన్నారు. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు కోటిదీపోత్సవానికి, పాతాళగంగ వద్ద తెప్పోత్సవానికి ఆయా ఏర్పాట్లన్నీ ముందస్తుగానే పూర్తి చేయాలన్నారు. స్థానిక పోలీస్‌శాఖ వారి సహకారంతో భద్రతా ఏర్పాట్లు ఉండాలన్నారు. ముఖ్యంగా వాహనాల క్రమబద్ధీకరణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్రపరిధిలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన వీధులు మొదలైన చోట్ల చెత్తాచెదారాలను ఎప్పటికప్పుడు తొలగిస్తుండాలన్నారు. కార్తీకమాసోత్సవాలలో దేవస్థానం సిబ్బందికి అదనపు విధులు కేటాయించడం జరిగిందని, సిబ్బంది అందరు కూడా పరస్పర సమన్వయంతో విధులు విధులు నిర్వహించాలన్నారు అని శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం శ్రీనివాసులు తెలిపారు.

## బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 21:** శ్రీశైలంలోకకల్యాణం కోసం దేవస్థానం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. అని శ్రీశైల దేవస్థానం కార్య నిర్వహణ అధికారి,యం శ్రీనివాసులు తెలిపారు

## ఎస్సై పవన్ కుమార్‌కు మీడియా మిత్రుల నుంచి పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ

### గోకవరం జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యుల సన్మానం శాలువా కప్పి పూల బొకేలతో అభినందనలు



**గోకవరం, అక్టోబర్ 21బీ(అఖండ భూమి న్యూస్)** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం విధి నిర్వహణలో నిబద్ధతతో, నేర నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలతో ప్రజల మనసుల్లో విశ్వాసం నింపిన గోకవరం పోలీస్ స్టేషన్ ఎస్సై పవన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా గోకవరం జర్నలిస్ట్ అసోసియేషన్ మీడియా మిత్రులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు శాలువా కప్పి పూల బొకేలతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పౌర భద్రత, చట్టపరమైన క్రమశిక్షణ, ప్రజలతో సత్సంబంధాల విషయంలో పవన్ కుమార్ చూపుతున్న చిత్తశుద్ధిని మీడియా ప్రతినిధులు ప్రశంసించారు. సేవాభావంతో ముందుకు సాగుతున్న పోలీస్ అధికారి పవన్ కుమార్ ఎల్లప్పుడూ నేరాలను అరికట్టడంలో ముందు వరుసలో ఉండి, గ్రామ ప్రజల్లో భద్రతా భావాన్ని కల్పించారని మీడియా మిత్రులు అభినందించారు. “ఆయన విధి నిర్వహణతో పాటు మానవతా దృక్పథాన్ని కూడా కలగలిపి, పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంపొందిస్తున్నారు” అని జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. ముచ్చటతో ముగిసిన స్నేహపూర్వక వేడుక శుభాకాంక్షల అనంతరం పవన్ కుమార్ జర్నలిస్టులతో స్నేహపూర్వకంగా ముచ్చటించారు. పోలీస్–మీడియా సంబంధాలు పరస్పర విశ్వాసం మీద ఆధారపడి ఉన్నాయని, సమాజంలో సత్యాన్ని వెలుగులోకి తెచ్చే పాత్రలో జర్నలిస్టులు చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. పాల్గొన్న వార ఈ కార్యక్రమంలో గోకవరం జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు నక్క రామరాజు, సెక్రటరీ మహిపాల పాండు, వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె. అబ్దుల్లా, ఇజ్జిన కిరణ్, ఎం. కుమార్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగ ఫలితమే శాంతి సౌభ్రాతృత్వం...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి. అక్టోబర్ 21 (అఖండ భూమి న్యూస్)** అమరవీరుల త్యాగనిరతి ఫలితమే నేడు కనిపిస్తున్న శాంతి, సౌభ్రాతృత్వం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, వారి ఆశయాలను కొనసాగిద్దాం జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ మంగళవారం పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ, వారి కుటుంబాలకు తెలియజేసిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ లు ప్రగాడ సానుభూతి తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అమరవీరుల స్తూపం వద్ద అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులతో కలసి ఘటించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ . శ్రద్ధాంజలి ఘటించి నివాళు లర్పించారు. కామారెడ్డి జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 07 మంది పోలీసులు అసువులు బాసారని,వారి త్యాగ ఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని,పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. ప్రజల రక్షణ, భద్రత, శాంతి స్థాపన కోసం అంకితభావంతో సేవలందించే వ్యవస్థ పోలీస్ వ్యవస్థ” అని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మన జిల్లాలో ఏడుగురు పోలీసు సిబ్బంది అమరులయ్యారని వారికి గౌరవప్రదంగా నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి సంక్షేమానికి అన్ని విధాల సహాయం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ “సమాజంలో శాంతి భద్రతల స్థాపన కోసం అసాంఘిక శక్తులతో పోరాడుతూ ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమైనవి. వారు చూపిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ కర్తవ్యనిష్ఠతో ముందుకు సాగుతున్నారని” తెలిపారు “అమరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. ఆర్మీ జవానులు, పోలీసులు విధి నిర్వాహణలో ఎల్లప్పుడూ దేశ రక్షణకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. 1959 అక్టోబర్ 21న లడక్‌లోని అక్సాయ్ చిన్ వద్ద చైనా దళాల దాడిలో 10 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు వీరమరణం పొందిన సందర్భాన్ని గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగుతోంది” అని చెప్పారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా అసాంఘిక శక్తులతో పోరాటంలో 191 మంది పోలీసు సిబ్బంది వీరమరణం పొందగా, తెలంగాణ రాష్ట్రం నుండి 5 మంది %-% అసిస్టెంట్ కమాండెంట్ బానోత్ జవహర్‌లాల్, కానిస్టేబుళ్లు టి. సందీప్, వడ్ల. శ్రీధర్, యం. పవన్ కళ్యాణ్ , బి. సైదులు %-% అమరులయ్యారని ఎస్పీ తెలిపారు. విధి నిర్వాహణలో ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకుంటూ, వారి ఆశయాలను నెరవేర్చడం, వారి కుటుంబాల సంక్షేమం కోసం కృషి చేయడం, ఆర్థిక పరమైన ప్రయోజనాలు సమయానికి అందేలా చూడడం, మానసిక బలాన్ని అందించడం , పోలీస్ అమరవీరులకు మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల స్మరణార్థం జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ఈ రోజు నుండి అక్టోబర్ 31 వరకు రక్తదాన శిబిరాలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, వ్యాసరచన, ఫోటో , వీడియో పోటీలు నిర్వహించబడతాయని, అలాగే అమరవీరుల కుటుంబాలను స్వయంగా సందర్శించి వారికి గౌరవప్రదంగా నివాళులు అర్పిస్తామని ఎస్పీ తెలిపారు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి , కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి ఐపిఎస్, సిఐలు నరహరి, రామన్, సంతోష్ కుమార్, ఆర్ఐ కు నవీన్ కుమార్, సంతోష్ కుమార్, కృష్ణ, ఎస్ఐలు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరవీరులకు సైబరాబాద్ పోలీసులు సన్మానం







**రంగారెడ్డి అక్టోబర్ 21అఖండ భూమి న్యూస్ ప్రతినిధి:** పోలీసు సంస్మరణ దినోత్సవం మంగళవారం సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మొహంతి, ఐపీస్, మాదాపూర్ సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో అమరవీరుల స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛంతో పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు.ఉత్సవ గౌరవాన్ని అనుసరించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, మరణించిన అమర వీరుల జ్ఞాపకార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 191 మంది పోలీసుల పేర్లను సి ఏ ఆర్.హెడ్ క్వార్టర్ డీసీపీ సంజీవ్ ప్రకటించారు. పోలీసు సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సైబరాబాద్ పోలీసులు విద్యార్థులకు ఆన్‌లైన్‌లో బహిరంగ సభలు, పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలు, రక్తదాన శిబిరంతో సహా పలు కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.ఈ సంవత్సరం వ్యాసరచన పోటీలు పని ప్రదేశంలో లింగ వివక్ష పీసీ నుండి ఏ ఎస్ ఐ. అర్బీ వరకు గ్రౌండ్ లెవల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయడం ఎస్ ఐ నుండి ఉన్నత అధికారులు విజేతలకు బహుమతులు వంటి అంశాలపై దృష్టి సారిస్తుందన్నారు. అదనంగా, విద్యార్థులు “డ్రగ్స్ మెనెన్స్: ప్రివెన్షన్‌లో పోలీసుల పాత్ర విద్యార్థులు డ్రగ్స్‌కు ఎలా దూరంగా ఉండగలరనే అంశంపై పోటీ పడి టాప్ ఎంట్రీలకు మెమెంటోలు. బహుమతులు అందచేశారు.గతంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన వారిని గుర్తించేందుకు రోల్ కాల్ ఆఫ్ హానర్ నిర్వహించారు. ఎస్ఐ కె. హనుమంత్‌రెడ్డి ఆమన్‌గల్, కానిస్టేబుల్ ఫహీముద్దీన్ తలకొండపల్లి, ఆర్మ్‌డ్ కానిస్టేబుల్ ఈశ్వర్‌రావు కుటుంబాలను పోలీసు కమిషనర్ శాలువాలతో సత్కరించి,వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఐపీఎస్., బాలానగర్ డీసీపీ కె. సురేష్ కుమార్, ఐపీఎస్, మాదాపూర్ డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., రాజేంద్రనగర్ డీసీపీ యోగేశ్ గౌతమ్, ఐపీఎస్., శంషాబాద్ డీసీపీ బి. రాజేష్, డీసీపీ ఎస్బీ బి. సాయిశ్రీ, డీసీపీ క్రైమ్స్ ఎముత్యంరెడ్డి, మహిళా శిశు భద్రత డీసీపీ సృజన కర్ణం, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, మాదాపూర్ ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, కార్ హెచ్‌క్యూటీఆర్ డీసీపీ సంజీవ్, ఏడీసీఎస్పీ, ఏసీఎస్పీ, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు

## శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ లక్ష్మీస్నేహ దంపతుల తనయుడు రాణా పుట్టినరోజు వేడుకలు వాయిదా



**యానాం అక్టోబరు 21 (అఖండ భూమి):** యానాం మరియు పరిసరప్రాంతాల ప్రజలకి యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తెలియుజేయునది ఏమనగా బంగాళఖాతంలో తీవ్రవాయుగుండం కారణంగా రానున్న 3 రోజులపాటు భారీ నుండి అతిభారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్న కారణంగా అక్టోబరు 23 గురువారం జరగవలసిన నా తనయుడు గొల్లపల్లి గంగాధర ప్రతాప్ రాణా పుట్టినరోజు వేడుక 2.11.25 ఆదివారంకు మార్చడం జరిగినది దయచేసి యానాం నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు, నాయకులు,మహిళలు, యువకులు గమనించవలసినదని గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ఓ ప్రకటనలో తెలిపారు.

## పాటిల్ సూర్య నారాయణరెడ్డి మరణం విషాదం



**దేవనకొండ అక్టోబర్ 21(అఖండ భూమి న్యూస్):** తెర్నేకల్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యక్తి పాటీలు సోమిరెడ్డి గారి కుమారుడు డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి గారి అకస్మాత్తు మరణం గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. సాదాసీదా స్వభావం, సేవామనస్కతతో గ్రామ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన ఆయన మృతిచెందిన వార్త గ్రామం మొత్తాన్ని శోకసంద్రంలో ముంచింది. ఆయన మృతదేహానికి పాటిల్ తిరుమలరెడ్డి, మాజీ సర్పంచ్ బాటమీది రాజన్న, మాజీ ఉప సర్పంచ్ సత్యరాజు, బి.మనోహర్, బెల్లం దొడ్డి రాజు, పుల్లాపురం కిష్టన్న, చాకలి బజారి బి.చిన్న హనుమంతు, ఆర్.టి.సి. హనుమంతు, చిన్న దరగయ్య తదితరులు పూలమాలలు అర్పించి చివరి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ు డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి అని, గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందించారని స్మరించుకున్నారు. ఆయన మరణం గ్రామానికి భరించలేని లోటు అని తెలిపారు. గ్రామ ప్రజలంతా ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## తెర్నేకల్ దాత డాక్టర్ సూర్య నారాయణరెడ్డి ఇకలేరు



**దేవనకొండ అక్టోబర్ 21(అఖండ భూమి న్యూస్):** మండలం పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ల కీ శే పాటీల్ శేషి రెడ్డి,కీ శే పాటీల్ నీరజ రెడ్డి గార్ల పెద్ద అన్నా విశ్రాంతి ప్రొఫేసర్ డాక్టర్ పాటీల్ సూర్య నారాయణ రెడ్డి వయస్సు 83 సంవత్సరాలు.ఉదయం 11 గంటలకు మరణించారు. ఈయన కీ శే పాటీల్ సోమిరెడ్డి కీ శే పాటీల్ శేషమ్మ గార్ల పెద్ద కుమారుడు. ఈయన పెద్ద చదువులు చదివి వైద్య విద్యను చదివి ముంబాయి లోని చైనా ఆసుపత్రి లో 30 సంవత్సరాలు ప్రొఫేసర్ గా పనిచేసి పదివి విరమణ పొందాడు. పదవి విరమణ పొందిన తరువాత సొంత గ్రామం లో ఎనలేని సేవలు అందించిన ఘనుడు మహా దాత గుళ్ళ,గోపరాళ్లు కట్టిస్తూ ప్రజలు మనుసులో శాశ్వతంగా నిలిచిన మహనీయుడికి గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్ పూల మాల తో ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో కీ శే శివభూషణ్ రెడ్డి కుమారుడు పాటీల్ తిరుమల రెడ్డి, సాఫ్ట్ వెర్ పూణే,ఎంపిటిసి నామాల శ్రీను, మాజీ ఎంపిటిసి కురువ ఈరన్న, వాల్మీకి రాఘవేంద్ర,పాలక్షి రెడ్డి,కోటి రెడ్డి, వైసిపి నాయుకులు యేసేపు, నాగరాజు, మేఘన్న, ధనుంజయ్ మరియు గ్రామ ప్రజలు ఘన నివాళులు అర్పించారు.

## హాస్టల్ విద్యార్థులకు కాంతులు వెదజల్లిన

### నాతవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై తారకేశ్వరరావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 21 అఖండ భూమి న్యూస్:** నాతవరం మండల కేంద్రంలో గల బిసి బాలురు మరియు బాలికల వసతగృహంలో గల విద్యార్థిని విద్యార్థులకు దీపావళి పండగ సందర్భంగా వెలుగుల నింపే విధముగా ఎన్నడూ లేని విధంగా వారి తల్లిదండ్రులు సమకూర్చిన విధముగా మందు గుండు సామాగ్రి సమకూర్చి ప్రతి ఒక్కరూ దీపావళి జరుపుకోవాలని వారితో బాణాసంచా కాల్చి అరవింపజేసి నా నాతవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ముని పెన్నడూ లేని విధంగా విద్యార్థిని విద్యార్థుల్లో మంచి చైతన్యం తీసుకువచ్చి మాకు కూడా దీపావళి చేసుకోవడానికి మా ఆత్మీయ బంధువులు ఉన్నారని అనుకునే విధముగా చేసిన సబ్ ఇన్స్పెక్టర్ వై తారకేశ్వరరావు గారికి విద్యార్థి విధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకున్నారు ఇటువంటి దీపావళి వలన విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రవర్తన నియమావళి దేశ రాష్ట్ర సాంప్రదాయాల కు అనుగుణంగా ముందుకుముందుకు వెళ్లడానికి దోహదపడుతుందని పలువురు వాపోయారు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిన ఎస్సై గారికి విద్యార్థి విద్యార్థులు ప్రత్యేకతను తెలియజేశారు

## 12 ఏళ్ల బాలుడి బ్యాగులో బుల్లెట్ కలకలం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ అక్టోబర్ 21 (అఖండ భూమి న్యూస్)** హైదరాబాద్ ప్రగతి నగర్ పరిధిలో తల్లితో పాటు నివాసం ఉంటూ, ఇంట్లో ఉండడం ఇష్టం లేక మూసాపేట్ మెట్రోకు బాగుతో వచ్చిన బాలుడు(12) చెకింగ్ సమయంలో బాలుడి బ్యాగులో 9 బులెట్ చూసి మెట్రో ఇంచార్జికి సమాచారం ఇచ్చిన సెక్యూరిటీ సిబ్బంది మెట్రో ఇంచార్జి సమాచారం మేరకు పోలీసులు విచారణ చేయగా, తన తాత మిలిటరీలో పని చేసేవాడని, ఇంట్లో ఉన్న బుల్లెట్ తెచ్చానని పోలీసులకు తెలిపిన బాలుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారు

### టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి వట్టే. జానయ్య యాదవ్





**సూర్యాపేట, అక్టోబర్ 21,(అఖండ బూమి న్యూస్):** సూర్యాపేట, జిల్లా కేంద్రం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వట్టే జానయ్య యాదవ్, మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసి, వారి నిజమైన అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్, తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిన బాధ్యత వహించాలనే డిమాండ్ చేస్తూ ఆయన అన్నారు. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 9 మోసపూరిత కుట్రగా పేర్కొంటూ, బీసీల హక్కులను హరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలు విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో వెనుకబడిపోవడానికి కారణం అన్ని పార్టీల నిర్లక్ష్యమేనని, బీసీలకు నిజమైన న్యాయం జరగాలంటే వారు ఐక్యంగా నిలబడాలి అని జానయ్య యాదవ్, పిలుపునిచ్చారు. టీఆర్పీ పార్టీ ఎల్లప్పుడూ బీసీల హక్కుల కోసం నిత్యం పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన బిసి బంద్ పాక్షికంగా విజయవంతమైందని, అయితే మెజార్టీ బిసి ఓట్లతో గెలిచిన నాయకులు కూడా బంద్ కార్యక్రమంలో పాల్గొనకపోవడం దురదృష్టకరమని అన్నారు. బీసీలను మోసం చేసే కుట్రలు ఎంత జరిగినా, మా పోరాటం ఆగదు. బీసీలకు వారి గౌరవం, హక్కులు సాధించే వరకు టీఆర్పీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుంది” అని వట్టె జానయ్య యాదవ్, స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో టీ అర్ పి నాయకులు చాంద్ పాషా,మీర్ అక్బర్ , కుంభం నాగరాజు , అన్నపర్తి రాజేష్, ఆవుల అంజయ్య, శివ , బొమ్మగాని సైదులు గౌడ్, వల్లాల సైదులు, సైదులు, మల్లేష్, , సుమన్, కోటి, వల్లాల బుచ్చయ్య, గుంటూరు విజయ్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేటలో ఘనంగా దీపావళి వేడుకలు



**సూర్యాపేట, అక్టోబర్ 21,(అఖండ బూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా నరక చతుర్దశి, దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునే తలంటు స్నానాలు చేసి నూతన పట్టు వస్త్రాలు ధరించాలి. కుటుంబ సమేతంగా ఒకచోట చేరి పాటలు పాడి నివాళులు ఇచ్చుకున్నారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు, బంతిపూలతో తోరణాలు కట్టి వేడుకలు నిర్వహించుకున్నారు. సాయంత్రం వేళ లక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. రాత్రివేళ పెద్ద ఎత్తున నరకాసురుని సంహరించిన రోజున పురస్కరించుకొని బాణ సత్య కాల్చారు. సోమవారం దీపావళి పండుగ సందర్భంగా రెండో రోజు కేదారేశ్వర వ్రతం నిర్వహించుకున్నారు. నూతనగా పెళ్లి అయిన దంపతులు అత్తవారింటిలో కేదారేశ్వర వ్రతంలో పాల్గొన్నారు. చీకటి ప్రారదోలి వెలుగులు నింపాలని కోరుచు ఇంటి ముంగిట మట్టి, రంగురంగుల దీపపు ప్రమిదలు ఏర్పాటుచేసి నువ్వుల నూనెతో దీపాలు వెలిగించారు. జిల్లా వ్యాప్తంగా కులమతాలకతీతంగా రెండు రోజులపాటు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. బాణాసంచా దుకాణాలు, పూల దుకాణాలు, స్వీట్ షాపులలో రద్దీ ఎక్కువగా కనిపించింది. రెండు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా ఆనందోత్సవాలతో పండుగను నిర్వహించుకున్నారు. ఒకరికి ఒకరు దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు.

అఖండ భూమి

బుధవారం 22-10-2025

## రేపు సంగారెడ్డి జిల్లాలో మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ గారి పర్యటన



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 21:** రేపు 22-10-2025 నాడు ఉదయం 10.00 గంటలకు జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో పీసర్ గార్డెన్స్ సంగారెడ్డిలో నిర్వహిస్తున్న ఉచిత మెడికల్ క్యాంపు ప్రారంభోత్సవం. మధ్యాహ్నం 2-00 గంటలకు మన ప్రియతమ నాయకుడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ గారు జోగిపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయము ఆవరణలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించడానికి విచ్చేస్తున్నారు కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ హాజరు కాగలరుద

## మహిళల ఆధ్వర్యంలో కొలువుదీరిన బొమ్మలు.....



**భువనగిరి అక్టోబర్ 21.(అఖండభూమి న్యూస్):** ఆధ్యాత్మికతను చాటే దీపావళి పర్వదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఎనం దేవా వార్డులో గల జంగన్నగూడెం కాలనీలో మహిళల ఆధ్వర్యంలో బొమ్మల కొలువు నిర్వహించారు. ఈ బొమ్మల కొలువులో సమాజం కోసం అవగాహన కల్పించే విధంగా ఏర్పాటు చేయడం అభినందనీయం అని తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పంగరేక్క స్వామి అన్నారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ సమాచా శ్రేయస్సు కోసం అవసరమైన అంశాలను మహిళలు ఏర్పాటు చేయడం సంతోషకరమని చెప్పారు. అనంతరం దీపావళి పర్వదినం సందర్భంగా పెద్ద ఎత్తున వాన సంచాలు కాల్చి, సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఇట్టబోయిన సబితా గోపాల్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, పుర ప్రముఖులు కొలుపుల విజయ్ కుమార్, మహిళలు రజిత, విజయలక్ష్మి, పావని, అంజమ్మ, లక్ష్మి, అనిత, శ్రీలత, పోషాలు, చంద్రిక, ఎల్లమ్మ, రాధా, సరస్వతి, మొగ్గ లక్ష్మి, కలమ్మ, పుష్ప, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.....

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న క్యామ



**మహేశ్వరం అక్టోబర్ 21. (అఖండభూమి న్యూస్):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని యాచారం మండలంలో గల గడ్డ మల్లయ్య గూడెం గ్రామానికి చెందిన ఎమ్మె మంగమ్మ కుమార్తె మౌనిక వరంగల్ లోని కాకతీయ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి క్యామ మల్లేశం మంగళవారం నాడు మౌనికను శాలువాలతో సన్మానించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని నాదర్గుల్ కు చెందిన బిజెపి పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ పితృమూర్తి ఆగమయ్య మరణించిన విషయం తెలుసుకున్న ఆయన ఆగమయ్య నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహంపై పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బండి, ఈటెల కలసి రావాలి...

భువనగిరి ఎంపీ చామల పిలుపు



**ఆలేరు అక్టోబర్ 21. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో 42% శాతం రిజర్వేషన్ల కోసం బిజెపి పార్టీకి చెందిన బీసీ సామాజిక వర్గం నాయకుడు ఈటెల రాజేందర్, పండిట్ సంజయ్ కుమార్ తమతో కలిసి రావాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. రాజకీయాలకు అతీతంగా బీసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు రాజకీయాలకు అతీతంగా కలిసి రావాల్సిన ఆవశ్యకతను వివరించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం బీసీ సామాజిక వర్గానికి చెందిన బండి సంజయ్ కుమార్, ఈటెల రాజేందర్ బీసీల రిజర్వేషన్కు సహకరించకుంటే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు..

## పటాన్చెరు పట్టణంలోని వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్ గారు.

పటాన్చెరు నియోజకవర్గంలోని సుల్తాన్పూర్ పరిధిలో ఉన్న మెడికల్ డివైసెస్ పార్క్లో సంస్థ కొత్త కెమిస్ట్రీ ల్యాబ్ను ప్రారంభించడానికి వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారిని మాదిరి ప్రిథ్వీరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు పటాన్చెరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పంతులు జంగిర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్యార్వి షరీఫ్ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్ పటాన్చెరు నియోజకవర్గానికి చెందిన కొంతమంది అయ్యప్ప స్వాములు ఈరోజు బిహెచ్ఈఎల్ అయ్యప్ప స్వామి ఆలయం నుండి శబరిమల అయ్యప్ప దేవాలయం వరకు మహా పాదయాత్రను నిర్వహించారు. ఈ పవిత్ర యాత్రలో మాదిరి ప్రిథ్వీరాజ్ గారు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి చూపించే నియమం, నిష్ఠ, నియంత్రణ జీవన విధానంలో సాత్వికతను ప్రసాదిస్తాయని, ఈ యాత్ర మనలో సేవాభావం, సహనశీలత, మరియు ఆత్మనిగ్రహం వంటి విలువలను పెంపొందించే ఒక దివ్యమైన అనుభూతి,అని ప్రిథ్వీరాజ్ గారు తెలిపారు.

## సునీత విజయం కోసం ఇంటింటికి ప్రచారం నిర్వహించిన శేఖర్ రెడ్డి....



**భువనగిరి అక్టోబర్ 21 (అఖండభూమి న్యూస్):** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన మాగంటి సునీత గోపీనాథ్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ నియోజకవర్గం పరిధిలోని బొరబండ డివిజన్ లోగల స్వరాజ్ నగర్ ఎన్నికల ఇంచార్జి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిప్రదక్షిణలో పాల్గొననున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల....



**యాదగిరిగుట్ట అక్టోబర్ 21. (అఖండభూమి న్యూస్):** శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రం అయిన స్వాతి నక్షత్రం సందర్భంగా బుధవారం నాడు తెల్లవారుజామున 5:30 నిమిషాలకుయాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో నిర్వహించే గిరి ప్రదక్షిణలోప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని స్వామి వారి భక్తులు పెద్ద సంఖ్యలో క పిలుపునిచ్చారు. ఈ గిరిప్రదక్షిణలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

## చిన్నారులతో దీపావళి సంబరాలు జరిపిన ప్రిథ్వీరాజ్ గారు.






**పటాన్చెరు మండల్ ప్రతినిధి అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 21:** ఎండీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి దీపావళి పండుగ రోజు చిన్నారులకు ఆనందం పంచుతూ వస్తున్న ప్రిథ్వీరాజ్ గారు, ఈ సంవత్సరం కూడా అదే ఆనందాన్ని పునరావృతం చేశారు. పటాన్చెరు నియోజకవర్గంలోని బొల్లారంలోని డిజైర్ సొసైటీలో ఉంటున్న అనాథ చిన్నారులకు టపాకాయలు పంపిణీ చేస్తూ, వారు ఉత్సాహంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఎండీర్ ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం నిర్వహించబడే ఈ కార్యక్రమాలు సమాజంలో ఆనందం, సానుకూలతను పెంపొందించడంలో సహాయపడుతున్నాయి. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, “చిన్నారుల చిరునవ్వుకన్నా విలువైనది ఏమీ లేదు. వారి ఆనందం నాకు దీపావళి వెలుగుల్లా అనిపిస్తుంది” అని చెప్పారు. చిన్నారులు హర్షంతో ప్రిథ్వీరాజ్ “థాంక్యూ అన్నా హ్యాపీ దీపావళి!” అని కృతజ్ఞతలు తెలిపారు. ఎండీర్ ఫౌండేషన్ ం వెలుగులు పంచే చేతులు, చిరునవ్వులు సృష్టించే మనసులు.

## పోడు భూముల రైతులకు పట్టాలు ఇవ్వాలి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానే ష్.మాట్లాడుతూ




**బెల్లంపల్లి అక్టోబర్ 21(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా భీమిని మండలం అక్కలపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేయడం జరిగినది.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ...ఎస్సీ,ఎస్టీ బలహీన వర్గాలకు సంబంధించిన పేద రైతులు గత 50 సంవత్సరాలుగా భూములను సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని భూమిని ఆధారంగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద రైతులకు పట్టాలు ఇవ్వాలని రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని పోడు భూముల విషయంలో పట్టాలిస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఇంతవరకు ఇవ్వకపోవడం రైతుల పట్ల నిర్లక్ష్యం చేయడమేనని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పోడు భూములు సాగు చేసుకుంటున్నా రైతులకు పట్టాలు ఇవ్వాలని పట్టా పాస్ పుస్తకాలు లేకపోవడం వలన రైతు భరోసా పంట రుణాలు పొందలేక పోతున్నామని, బయటి వారి దగ్గర అప్పులు తెచ్చుకొని సాగు వ్యవసాయానికి ఖర్చు చేస్తే అకాల వర్షాల వలన పంట నష్టం జరిగి పంటకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సాగు రైతులకు పట్టాలు ఇవ్వాలని లేని ఎడల రైతులతో కలసి పట్టాలు వచ్చేవరకు రైతులను కూడగట్టి పోరాడుతామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గం రాజేష్ రైతు సంఘం భీమిని మండల కార్యదర్శి, చప్పిడి అన్నారావు,దుర్గం ఇస్తారి, జుమ్మిడి శ్యామ్ రావు,దుర్గం బిక్కయ్య, చప్పిడి భీమయ్య,బుర్రి సంతోష్,చప్పిడి చిన్నయ్య,జాడి పోచయ్య,చప్పిడి పెంటయ్య,జుమ్మిడి సువాస్,చప్పిడి బుద్ధల్,నజీర్,దుర్గం ఓంకార్ తదితరులు పాల్గొన్నారు...

## తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి...

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వా న్ పిలుపు ..

ఈనెల 25 తో ముగియనున్న సర్వే..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ అక్టోబర్ 21 (అఖండ భూమి న్యూస్)** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన “తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ అశిష్ అన్నారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం “తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున %ఒఒఒ.వశ్రీఖఅస్త్రుఖఋ.స్త్రశీజ.అఅ౯/వశ్రీఖఅస్త్రుఖఋతీఅంఅఅస్త్ర% అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలియ చేశారు

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే కార్యక్రమం.

సమాజంలో రోజురోజుకీ పోలీసు బాధ్యత పెరుగుతున్నది - జిల్లా కలక్టర్.

నేటి ప్రశాంత సమాజం పోలీసు త్యాగఫలం - జిల్లా ఎస్పి.

పోలీసు త్యాగాలు చిరస్మరణీయం.

వారి త్యాగాలకు ఘనమైన శ్రద్ధాంజలి, నివాళులు ఘటించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఎస్పీ నరసింహ.

సూర్యాపేట జిల్లా పోలీస్ అమరవీరుల కుటుంబాలకు 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టా అందజేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ.






**సూర్యాపేట, అక్టోబర్ 21,(అఖండ బూమి న్యూస్):** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీసు అమరవీరులకు ఘనమైన నివాళి ఘటిస్తూ వారి స్మృతిలో పరేడ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఐఏఎస్ హాజరై జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి పోలీసు అమరవీరులకు పుష్ప గుచ్చాలతో శ్రద్ధాంజలి ఘటించారు. పోలీసు సిబ్బంది, అధికారులు తమ స్మృతి పరేడ్తో నివాళులు అర్పించారు, పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వారి సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ తెలిపారు, 2015 సం. ఏప్రిల్ ఒకటవ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రం కొత్త బస్టాండ్ వద్ద ఉగ్రవాదుల దాడిలో అమరులైన కానిస్టేబుల్ లింగయ్య మరియు హోంగార్డు మహేశ్వర్ కుటుంబాలకు 200 గజాల చొప్పున ఇంటి స్థలాన్ని కేటాయించి వారికి పట్టా అందించారు. జిల్లాలో అమరులైన హెడ్ కానిస్టేబుల్ బడే సాహెబ్, కానిస్టేబుల్ లింగయ్య హోంగార్డు మహేశ్వర్ ల పిల్లలకు చదువుల ఖర్చులకు గాను జిల్లా కలెక్టర్ నిధుల నుండి ఆర్థిక సహాయం అందించారు. పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు హాజరై తమ కన్నీళ్లతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గత సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా శాంతిభద్రతల రక్షణ ప్రజల రక్షణలో విధులు నిర్వర్తిస్తూ అసాంఘిక శక్తుల చేతుల్లో అమరులైన 191 మంది పోలీసు జవాన్లను స్మరించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి రోజూ రోజుకు సమాజంలో పోలీసు బాధ్యత పెరుగుతుంది, బాధ్యతలకు అనుగుణంగా పోలీసు సిబ్బంది కూడా అన్ని పరిస్థితులకు ఎదురు నిలుస్తూ జిల్లాలో పోలీసు సిబ్బంది బాధ్యతగా విధులను నిర్వర్తిస్తున్నారన్నారు, దేశంలో రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా జీవించాలి అంటే పోలీసు సిబ్బంది త్యాగాలు చేయక తప్పదు, పోలీసు విధులకు సహకరిస్తూ వారి కుటుంబాలు కూడా త్యాగాలు చేస్తున్నాయి అన్నారు, అమరులైన పోలీసుల కు అందరికీ ఘనంగా శ్రద్ధాంజలి తెలుపుతున్నాను. పోలీసుల అమరవీరుల త్యాగాలు చీరస్మరణీయం అన్నారు. పోలీస్ సిబ్బంది ప్యాషన్ తో పనిచేస్తున్నారని ప్రజలకు ఎల్లప్పుడూ రక్షణ కల్పించడంలో అహర్నిశలు కృషి చేస్తున్నారు అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నదని అన్నారు. శత్రువులతో పోరాడుతూ రక్షణ కల్పిస్తున్నారని సూచించారు. 1959 అక్టోబర్ 21వ తేదీన లడక్ సరిహద్దు ప్రాంతంలో హాటిస్ప్రింగ్ ప్రాంతం వద్ద జరిగిన జవానుల విరోచక పోరాటాన్ని ఈ సందర్భంగా కలెక్టర్ గారు గుర్తు చేశారు. విధుల నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల ప్రతి ఒక్కరికి నివాళులు పెట్టిస్తున్నానని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలిపారు. జిల్లాలో ఉన్న పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ సహకారాలు అందించడానికి జిల్లా ఎస్పీ తో కలిసి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూలి రెండు రోజుల క్రితం నిజామాబాద్ జిల్లాలో నేరస్తుని దాడిలో అమరుడైన కానిస్టేబుల్ ప్రమోద్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రజల తరఫున జిల్లా పోలీస్ శాఖ తరపున ఘనమైన నివాళి ఘటిస్తున్నానని తెలిపారు. నేటి ప్రశాంత సమాజం పోలీసు అమరవీరుల ప్రాణాల త్యాగ ఫలితమేనని, శాంతిభద్రతలు కాపాడుటలో పోలీసు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తూ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజలకు రక్షణ కల్పిస్తున్నారం, తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు నక్సలైట్ల ప్రభావం తగ్గడంలో, తగ్గించడంలో పోలీసుల విరోచిత కృషి, పోలీసుల ప్రాణ త్యాగ ఫలితమే అన్నారు. ప్రభుత్వ సహాయంతో శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసులు అన్ని విధాలుగా కృషి చేస్తున్నారు, మునుముందు కూడా శాంతి భద్రతలను కాపాడటంలో ప్రాణాలను సైతం లెక్క చేయక పని చేస్తాము. గుండెలు పిండేసే సంఘటనను సైతం లెక్క చేయక అసాంఘిక శక్తులు తో పోరాడి కుటుంబాలను సైతం వదిలి విరోచిత పోరాటం చేశారు అన్నారు. శాంతి భద్రతలను కాపాడటం కోసం పోలీసు సిబ్బంది నిర్విరామంగా పనిచేస్తూ వారి జీవితాలను సైతం లెక్కచేయడం లేదు, ప్రజలకు భద్రత భావం కల్పిస్తున్నాం, రాత్రి, పగలు, ఎండ, వాన లాంటి వాతావరణ పరిస్థితులను లెక్క చేయక ముందుకు సాగుతున్నారు, పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సంక్షేమాలకు కృషి చేస్తాము, పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 31వ తేదీ వరకు పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ఫ్లాగ్ డే కార్యక్రమాల్లో ప్రజలు పౌరులు అధికారులు ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు అందరూ భాగస్వామ్యమై అమరవీరులకు నివాళులు ఘటించాలి అని కోరారు. స్మృతి పరేడ్ కమాండర్ గా ఆర్ఎస్ఐ అశోక్ వ్యవహరించగా, జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి 191 మంది పోలీస్ అమరుల పేర్లను స్మరించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా అధనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డి.ఎస్.పి ప్రసన్నకుమార్, డిఎస్పి నర్సింహ చారి, డిఎస్పి రవి, ఏవో మంజు భార్గవి, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, సిఐలు శివశంకర్, రాజశేఖర్, నాగేశ్వరరావు, నరసింహారావు, వెంకటయ్య, రామకృష్ణా రెడ్డి, ప్రతాప్, అర్ఎస్సైలు ఎం.అశోక్, కె అశోక్, సురేష్, సాయిరాం, రాజశేఖర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నార్సింగ్ వైస్ చైర్మన్ జి వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సదర్ ఉత్సవాలు

## బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్



**శేరిలింగంపల్లి అక్టోబర్ 21 అఖండ భూమి న్యూస్ ప్రతినిధి:** సదర్ పండుగ మహోత్సవం సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఘనంగా సదర్ నిర్వహిస్తున్న వెంకటేశ్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు, శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ యాదవుల గొప్ప పండుగ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ఘనంగా నిర్వహించుకుంటున్న ఈ పండుగలు కుల మతాలకు అతీతంగా ఐక్యమత్యానికి చిహ్నంగా సదర్ పండుగ నిర్వహించడం జరుగుతుందన్నారు. అందరూ



ఐక్యమత్యంతో ఉండి యాదవుల యొక్క వృత్తిని కాపాడుతూ ఐక్యమత్యమే మహాబలంగా ప్రతి ఒక్కరూ సామాజిక న్యాయంతో అందరూ విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయాల్లో ముందు ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పశువులను అందించే దానా సబ్సిడీలో ఆందివ్వాలని యాదవులు ముఖ్యంగా పశుసంపత్తి పశు ఉత్పత్తి పాల వ్యాపారం మీద ఆధారపడి జీవనం సాగిస్తూ ఉంటారన్నారు.మరి ప్రభుత్వాలు అన్ని రంగాలలో చేయూతనిస్తూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడైతే బంజరు భూమి ఘూట్ ఆన్ భూమి ఉంటదో అది పశువుల మేతకై యాదవ్లకు



స్థలాలు కేటాయించి మరి సబ్సిడీ మీద ఈ పాల డైరీలు పెట్టుకునే విధంగా ప్రోత్సహించాలని ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్, అందెల కుమార్ యాదవ్, తెల్లాపూర్ శేఖర్. శంషాబాద్ మిద్దెల తేజస్వి తేజ యాదవ్, అరుణ్, కృష్ణ యాదవ్, రాము యాదవ్, యాదవ్ సంఘం పెద్దలు యువజన నాయకులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేశారు

## మహాత్మా జ్యోతిబా పూలే స్మారక విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి....

జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకుల డిమాండ్భువనగిరి



**అక్టోబర్ 21. (అఖండభూమి న్యూస్):** వరంగల్ జిల్లా కరీమాబాద్ ఉర్సు దర్గా నమీపంలోని ఆటో స్టాండ్ దగ్గర నెలకొల్పిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే స్మారక విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది గుట్టిపాముల బాబురావు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఆయన బీసీ సంక్షేమ సంఘం నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్, మాటూరి అశోక్ లతో కలిసి జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే మారక విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేసే వారి పైన పిడి యాక్ట్ నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావలస కాకుండా ఉండేందుకు పోలీస్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం స్పందించకుంటే త్వరలో బీసీలతో కలిసి చలో కరీమాబాద్ కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త బాలరాజు, దేవరకొండ నరసింహాచారి, పిట్టల బాలరాజు, ఏఐటియుసి రాష్ట్ర నాయకులు ఎండి ఇమ్రాన్, నా బీసీ సంఘం నాయకులు శ్రీరామ్, బాలరాజు, రామ్ రాచమల్ల రమేష్, శ్యామల గోపి, సంజీవ, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## సమాజ మేలు కోసం కృషి చేసే పోలీసుల సేవలు మరువలేనిది

ప్రభుత్వ విప్ బీర్ల ....





**యాదగిరిగుట్ట అక్టోబర్ 21 (అఖండభూమి న్యూస్):** తమ ప్రాణాలకు తెగించి, సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేసే పోలీసుల సేవలు వెలకట్టలేనివి అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం నాడు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని శ్రీరామ్ విల్లాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నుండి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొన్న ఆయన మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు చేస్తున్న సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో అమరులైన అమర పోలీస్ ల త్యాగాలను వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శ్రీ రామ్ విల్లాస్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్ నాయుడు, సిఐలు మాదాస్ శంకర్ గౌడ్, భాస్కర్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్, యాదగిరిగుట్ట తాజా మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

అఖండ భూమి

బుధవారం 22-10-2025

## దున్నరాజుకు 'రాయల్ సెల్యూట్'.. రూ. 31 వేల విలువైన విస్కీ తాగించిన యువకుడు..





**శేరిలింగంపల్లి అక్టోబర్ 21 అఖండ భూమి న్యూస్ ప్రతినిధి.** కే.బి రాజు. ప్రతి సంవత్సరం దీపావళి పండుగ ముగిసిన తర్వాత హైదరాబాద్‌లో సదర్ ఉత్సవాలు అత్యంత ఘనంగా ప్రతిష్టాత్మకంగా జరుగుతాయి. ఈ వేడుకలను సదర్ సమ్మేళనాలు, దున్నపోతుల పండుగ అని కూడా అంటారు, యాదవులు తమ సాంస్కృతిక ప్రతీకగా జరుపుకునే ఈ ఉత్సవాలకు దాదాపు 70 ఏళ్ల చరిత్ర ఉంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం సదర్ పండుగకు 'రాష్ట్ర పండుగ' హోదాను కల్పించడం ఈ ఉత్సవాల ప్రాధాన్యతను మరింత పెంచింది. నగరంలో స్థిరపడిన యాదవ సోదరులు కుటుంబసమేతంగా ఈ ఉత్సవాల్లో పాల్గొని తమ ఐకమత్యాన్ని చాటుకుంటారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు నగర శివారులో దాదాపు 40 ప్రాంతాల్లో ఈ సదర్ సమ్మేళనాలు జోరుగా కనిపిస్తాయి. పంజాగుట్ట, ఎల్లారెడ్డి గూడ, ఖైరతాబాద్, కొత్తపేట, బోయిన్‌పల్లి, సైదాబాద్‌తో పాటు ముషీరాబాద్‌లోని 'పెద్ద సదర్' మస్త్ ఫేమస్. ఈ వేడుకల్లో లక్షలాది మంది ప్రజలు పాల్గొని, దున్నపోతుల విన్యాసాలను తిలకించడం ఇక్కడి ఆనవాయితీ. ఈసారి సిటీలోని ముషీరాబాద్‌లో జరిగిన సదర్ వేడుకలు అందరినీ ఎంతగానో ఆకర్షించాయి. ఈ వేడుకల్లో 'వస్తాద్ గుమాన్ కాళీ' అనే దున్నరాజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 2500 కేజీల బరువు, 7 అడుగుల వెడల్పు ఉన్న ఈ భారీ దున్నపోతును మధు యాదవ్ అనే వ్యక్తి కేరళ నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చారు. సదర్ ఉత్సవాల్లో దున్నపోతులను అందంగా అలంకరించి ప్రదర్శించడం, యువకులు వాటితో కుస్తీ పడుతూ విన్యాసాలు చేయించడం సదర్‌కు స్పెషల్ అట్రాక్షన్. హర్యానా, పంజాబ్ నుంచి కోట్ల రూపాయల విలువ చేసే దున్నపోతులను కూడా ఈ వేడుకలకు తీసుకురావడం విశేషం. ముషీరాబాద్ వేడుకల్లో వస్తాద్ గుమాన్ కాళీని ప్రదర్శించిన మధు యాదవ్.. దానికి రూ. 31 వేల విలువజేసే రాయల్ సెల్యూట్ 21 ఇయర్స్ ఫుల్ బాటిల్ విస్కీని తాగించారు. ఈ దృశ్యాలు, ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో వస్తాద్ గుమాన్ కాళీ ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించింది.యాదవుల సంస్కృతికి, పశు సంపద పట్ల వారి గౌరవానికి సదర్ ఉత్సవాలు ప్రతీక. వేల సంవత్సరాల క్రితం సింధు నాగరికత కాలం నుంచే ఈ ఉత్సవాలు జరుపుకుంటున్నట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా యాదవులు పశువులను, ఆవులను పూజించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాలు సమృద్ధిగా లభించాలని ప్రార్థిస్తారు. దీపావళిని ఎంత ఘనంగా జరుపుకుంటారో.. సదర్ ఉత్సవాలను కూడా అంతే ప్రతిష్టాత్మకంగా, ఉల్లాసంగా యాదవ సోదరులు నిర్వహిస్తారు. ఈ సంబురాలు హైదరాబాద్ సంస్కృతిలో ఒక భాగమై, నగరానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి.

## పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయంశాంతి భద్రతలలో పోలీస్ కీలకం







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 21:** పోలీసు ధైర్య సాహసాలకు ప్రజలు అండగా ఉండాలి అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పోలీసు అమరుల త్యాగాన్ని స్మరించుకుంటూ సంగారెడ్డి పట్టణంలోని ఎస్పీ పేరేడు గ్రౌండ్లో పోలీస్ అమరవీరుల దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్కు జిల్లా ఎస్పీ పంకజ్ పరితోష్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అంతరం కలెక్టర్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీస్ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు.పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ, వారి కుటుంబ సభ్యులతో వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పోలీస్ అమరవీరుల కుటుంబాల సభ్యులను శాలువా తో సన్మానించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ పిప్రావీణ్య మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా (పోలీస్ ఫ్లాగ్ డే) గా నిర్వహించడం జరుగుతుందని అన్నారు . సంగారెడ్డి పోలీస్ అంటేనే ధైర్యానికి చిరునామన్నారు. విధి నిర్వహణలో తమ విలువైన ప్రాణాలను ప్రజల కోసం త్యాగం చేశారని కొనియాడారు.శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు ధైర్యసహసాలె ప్రధానమన్నారు. ప్రజలందరూ నిర్భయంగా ఏ విధమైన విఘాతాలు కలగకుండా నివసించడంలో పోలీసుల ప్రధాన పాత్ర ఉందన్నారు. దేశవ్యాప్తంగా సంఘవిద్రోహం శక్తుల కారణంగా విధినిర్వహణలో ఇప్పటివరకు 191 మంది పోలీసులు జవానులు అధికారులు అమరులు కాగా సంగారెడ్డి జిల్లాలో ఐదుగురు అమరులైనట్లు కలెక్టర్ తెలిపారు. వీరమరణం పొందిన వారి ప్రాణత్యాగాలను స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో సంగారెడ్డి పోలీసులకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు శాంతిభద్రతల పరిరక్షణ పరంగా జిల్లా పోలీసులు రాష్ట్రంలోనే ఉన్నత స్థానంలో నిలిచినట్లు ఎలాంటి విపత్కర పరిస్థితిలలోనైనా పోలీసు శాఖ ఎదురు నిలబడి, పోరాడటం జరుగుతుందని, అలాంటి పోలీసుల సేవలు మనందరి మదిలో చిరస్మరణీయం అన్నారు. గత జూన్ నెలలో జరిగిన సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా శిథిలాల క్రింద చిక్కుకు పోయిన మృతదేహాలను వెలికి తీసి, తమ ధైర్య సహసాలను చాటుకున్నారు అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర మరువలేనిది అన్నారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబ సభ్యులకు స్మరించుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. జిల్లా ఎస్పీ పంకజ్ పరితోష్ మాట్లాడుతూ ..... దేశ సరిహద్దుల్లో 1959లో జరిగిన చైనా దళాల దాడిలో ప్రాణాలు కోల్పోయిన 10 మంది వీరుల స్మారకార్థంగా ఈ రోజును జరుపుకోవడం మనందరి బాధ్యత అని వారి ధైర్యసాహసాలు, దేశభక్తి భావితరాలకు ఎంతో ఆదర్శమన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో మన జవాన్లు చేసిన, చేస్తున్న కృషి వెలకట్టలేనిది. వారి నిస్వార్థ సేవ మరియు త్యాగాలు జిల్లా పోలీసులకు నిత్య స్ఫూర్తిగా నిలుస్తాయని ఆయన అన్నారు. అమరవీరుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా నేటి నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన "జాతీయ ఐక్యత దినోత్సవం" అక్టోబర్ 31వ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్నిరకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ. రఘునందన్ రావ్, శ్రీనివాస రావ్, సంగారెడ్డి డియస్పి. సత్యయ్య గౌడ్, జహీరాబాద్ డియస్పి సైదా నాయక్, పటాన్ చెర్వు డియస్పి ప్రభాకర్, నారాయణఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, ఎఆర్.డియస్పి. నరేందర్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ. కళ్యాణి, యస్.బి. ఇన్స్పెక్టర్స్ కిరణ్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, జిల్లా ఇన్స్పెక్టర్స్, ఆర్.ఐ.లు రామరావ్, పరేడ్ కమాండర్ రాజశేఖర్ రెడ్డి, పరేడ్ కమాండర్ డానియెల్అ, మరవీరుల కుటుంబ సభ్యులు హాజరై నివాళ్లులు అర్పించడం జరిగింది.

## శాంతి భద్రతలలో పోలీస్ కీలకం పోలీసు

# ధైర్య సాహసాలకు ప్రజలు అండగా ఉండాలి





**మెదక్ జిల్లా ప్రతినిధి అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 21:** శాంతి భద్రతలలో పోలీస్ కీలకం పోలీసు ధైర్య సాహసాలకు ప్రజలు అండగా ఉండాలి అమరవీరుల కుటుంబ సభ్యులతో అల్పాహారం చేసిన కలెక్టర్ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పోలీసు అమరుల త్యాగాన్ని స్మరించుకుంటూ మెదక్ పట్టణంలోని ఎస్పీ పేరేడు గ్రౌండ్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్కు జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అంతరం కలెక్టర్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ, వారి కుటుంబ సభ్యులతో వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అమరుల కుటుంబ సభ్యులతో అల్పాహారం తిన్నారు సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు ధైర్యసహసాలె ప్రధానమన్నారు. ప్రజలందరూ నిర్భయంగా ఏ విధమైన విఘాతాలు కలగకుండా నివసించడంలో పోలీసుల ప్రధాన పాత్ర ఉందన్నారు. మారుమూల, కూ..గ్రామానికి వెళ్లి అధికారులు సేవచేయడం ,ప్రజలు ఏలాంటి భయాందోళనకు గురికాకుండా నివసించడం పోలీసు గొప్పతనం అన్నారు. హైదరాబాద్కు దగ్గరలో ఉన్న మెదక్ జిల్లాలో కూడా గత 20 సంవత్సరాలలో అసాంఘిక కారణాలవల్ల చాలామంది పోలీసులు చనిపోవడం బాధాకరమన్నారు. పోలీసు వారికి ప్రజలు, ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని పిలుపునిచ్చారు. అమరుల త్యాగాలు మరువలేనివని , వారి చూపించిన ఆశయాల కొనసాగింపే వారికి నిజమైన నివాళి అని తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు చాలా గొప్పవి అని, ప్రతి సంవత్సరం అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ ధైర్యసహసాలతో పోలీసు డిపార్ట్మెంట్ మరింత ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా తీరాన పర్యాటక ఆకర్షణ అడ్వెంచర్ హబ్ పనులపై సమీక్ష చర్యలు చేపట్టాలి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 21:** మంజీరా తీరాన పర్యాటక అడ్వెంచర్ హబ్ ప్రాజెక్టు పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు మంగళవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో మంజీరా నది తీరాన అభివృద్ధి చెందనున్న పర్యాటక అడ్వెంచర్ హబ్ ప్రాజెక్టు పనులపై కలెక్టర్ అధ్యక్షతన పంచాయతీ రాజ్ శాఖ విద్యుత్ శాఖ,అటవీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో మౌంట్ ఎవరెస్టు అధిరోహకులు , ట్రాన్సుసెంట్ అకాడమీ అఫ్ రాక్ క్లైంబింగ్ సంస్థ నిపుణులు పి అన్విత, ఎస్ ఆనంద్ కుమార్ ,పూర్ణ ,మంజీరా డ్యామ్ పై సాహస క్రీడలు (అడ్వాంచర్) పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. మంజీరా డ్యామ్ ను సాహస క్రీడల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు గల అవకాశాలను వారు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ- జిల్లా స్థాయిలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచడానికి మంజీరా నది తీరంలో ఉన్న ప్రకృతి వైభవాన్ని వినియోగించుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అడ్వెంచర్ హబ్ ద్వారా జల క్రీడలు, బోటింగ్, క్యాంపింగ్, ట్రెక్కింగ్ వంటి కార్యకలాపాలు ప్రారంభమైతే జిల్లా పర్యాటకులకు కొత్త ఆకర్షణగా మారుతుందని తెలిపారు. మంజీరా తీరాన అవసరమైన మౌలిక వసతులైన రహదారి, విద్యుత్ కనెక్షన్, నీటి సరఫరా, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు రూపకల్పనలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, సహజ వనరులపై ప్రభావం లేకుండా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. తదుపరి దశలో ప్రాజెక్ట్ అమలుకు సంబంధించిన సాంకేతిక ప్రణాళికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళిక ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మంజీరా అడ్వెంచర్ హబ్ పూర్తి స్థాయిలో అమలు చేయబడితే, సంగారెడ్డి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి నూతన దశ ఆరంభమవుతుందని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు స్థలాన్ని స్వయంగా పరిశీలించేందుకు అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ అధికారులు, విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్లు తదితర అధికారులు ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి శ్రీధర్ రావు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం ఖాయం....

### భువనగిరి ఎంపీ చామల జోష్యం....



**ఆలేరు అక్టోబర్ 21 (అఖండభూమి న్యూస్):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ విజయం తథ్యం అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు హైదరాబాదులోని గాంధీభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికలో డిపాజిట్లు గల్లంతు అవుతాయని భయంతో బిఆర్ఎస్ నాయకులు గల్లి గల్లి తిరుగుతున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పరిస్థితి కంటోన్మెంట్ ఎన్నికల్లో మూడో స్థానం, పార్లమెంటు ఎన్నికల్లో గుండు సున్నా వచ్చినప్పటికీ వారి వైఖరి మారలేదని అన్నారు. 2023 శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టి, ఆ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ను ఫామ్ హౌస్కే పరిమితం చేశారని చెప్పారు. గత పదేళ్ల దరిద్రపు పాలన చేసిన బిఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెప్పినప్పటికీ వారిలో ఏమాత్రం మార్పులు కాలేదని ఆరోపించారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జూబ్లీహిల్స్ ఓటర్ల వద్దకు బిఆర్ఎస్ నాయకులు వస్తున్నారని గత పదివేల లో వారు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష హోదాలో ఒక్కరోజైనా కెసిఆర్ ప్రజల పక్షాన మాట్లాడారా అని నిలదీశారు. నవీన్ యాదవ్ నామినేషన్ ర్యాలీ చూసి, బిఆర్ఎస్ శ్రేణులకు దడ పుట్టిందని అన్నారు. దందాలు, గుండాయిజం చేసేటోళ్లు అంతా ఒకటయ్యారని ఆరోపించారు. అసలైన దండుపాళ్యం గుంపు మీదేనని అన్నారు. ఒక్క కుటుంబంలో కీలక పదవులు అనుభవించిన గులాబీ నేతలు ప్రజలకు ఏం చేశారో చెప్పి, ఓట్లు అడగాలని సూచించారు. విష్ణువర్ధన్ తో నామినేషన్ ఎందుకు వేయించాను బిఆర్ఎస్ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు, భక్తి దవఖనా చుట్టూ గులాబీ దళం తిరుగుతుందని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో ఉస్మానియా కూలగొట్టడానికి ప్లాన్ చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ నాయకులు ఎందుకు ఆచరణలో పెట్టలేకపోయారు చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటు చోరీ అంటూ బిఆర్ఎస్ ఆరోపించడం సమంజసం కాదని అన్నారు. 2023 వరకు అధికారంలో ఉన్నది ఎవరో ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఓటర్లను మభ్యపెట్టి, ఊసరవెల్లి మాటలు మాట్లాడుతున్న వారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలి...

### తాజా మాజీ సింగిల్ విండో చైర్మన్ మొగులగాని...



**ఆలేరు అక్టోబర్ 21 (అఖండభూమి న్యూస్):** రైతులు ఆరుగాలం అనేక వ్యయ ప్రదేశాలకు ఓర్చి, పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి, కనీస మద్దతు ధరలను పొందాలని తాజా మాజీ సింగిల్ విండో చైర్మన్ మొగులగాని మల్లేశం రైతులను కోరారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ రైతులు దళారులకు తమ ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దని కోరారు. నాణ్యమైన ఏ గ్రేడ్ ధాన్యానికి 2389 రూపాయలు, సాధారణ ధాన్యానికి 2369 రూపాయలు పొందవచ్చునని సూచించారు. రైతుకు సంబంధించిన ప్రతి ధాన్యం గింజలు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతే మైసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజ్ వెంకటేశ్వరరాజు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మామిడాల అంజయ్య, సింగిల్ వింటూ డైరెక్టర్ ఆరె మల్లేశం, సీఈవో వెంకటరెడ్డి, నాయకులు గాదె సోమిరెడ్డి, మోత్కూరి ఐలయ్య, గడ్డం సిద్ధులు, బండపల్లి మహేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా మెదక్ పోలీస్





**మెదక్ జిల్లా ప్రతినిధి అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 21:** పెరేడ్ గ్రౌండ్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, పోలీసుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా మెదక్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీ ప్రసన్నకుమార్ ఇతర పోలీసు అధికారులు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు

## పశు వైద్యశాలలో ఉత్తమ సేవలు అందాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ జిల్లా ప్రతినిధి అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 21:** రేగోడు మండలం పశువైద్యాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో అందుతున్న సేవలు గురించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆస్పత్రిలోని రికార్డులను తనిఖీ చేశారు. పశువులకు అందిస్తున్న టీకాలు, నులిపురుగుల నిర్మూలన తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యాలయంలో అందించే సేవలపై ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి దీపావళి కానుకగా 2 లక్షల 46 వేలు ఆదాయం

### దీపావళి సందర్భంగా ఆదాయం తెచ్చిపెట్టిన ఆర్మూర్ పోలీస్ స్టేషన్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 21: (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, సోమవారం దీపావళి పండగ రోజు ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ప్రభుత్వానికి రెండు లక్షల 46 వేల 840 రూపాయలను దీపావళి కానుకగా ఇచ్చింది. దీపావళి రోజున నిషేధిత పేకాట స్థావరాలపై ఆర్మూర్ పోలీసులు దాడులు చేసి 110 మంది వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి రెండు లక్షల 46 వేలు స్వాధీనం చేసుకుని 20 కేసులు నమోదు చేసినట్లు ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ మంగళవారం తెలిపారు. నిషేధిత పేకాట, మట్కా ఆడితే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయిలో ఉత్తమునిగా రెండవసారి ఎంపిక

### ఘనంగా శాలువాతో సన్మానం..

### మరిన్ని ప్రజా సమస్యలపై కథనాలు రాయాలి..

### నవనాథపురం ప్రెస్ క్లబ్ ఆకాంక్ష..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 19:(అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, తెలంగాణ కేసరి దినపత్రికలో ప్రజా సమస్యలపై, అధికారులను కదిలించే వార్తలు రాసి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ విలేకరిగా వరుసగా రెండోసారి ఎంపికైన సాత్ పోతే శ్రీనివాస్ ను నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పార్దెం సంజీవ్, కార్యదర్శి తమ్మె వినోద్, ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్ క్లబ్ భవన్ లో శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అధ్యక్షుడు సంజీవ్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఆర్మూర్ లో సీనియర్ రిపోర్టర్ సాత్ పూతే శ్రీనివాస్ ప్రజల సమస్యలతో పాటు, అవినీతి అక్రమాలపై చక్కటి వార్తలు రాసి తెలంగాణ కేసరి దినపత్రికకు రెండవసారి ఉత్తమ విలేకరిగా ఎంపికవ్వడం జర్నలిస్టులకే గర్వకారణమన్నారు. ముందు ముందు ప్రజలకు ఉపయోగపడే సమస్యలపై తన కలంతో మరిన్ని కథనాలు రాయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నవనాథపురం ప్రెస్ క్లబ్ సభ్యులు శ్రీనివాసును అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు అమృతాల శ్రావణ్,ప్రధాన కార్యదర్శి వినోద్, ఉపాధ్యక్షుడు చిరంజీవి, కోశాధికారి లిక్కి శ్రావణ్, సంయుక్త కార్యదర్శి ముఖేష్, సలహాదారులు షికారి శ్రీనివాస్, మహేష్, సభ్యులు ఖోడే మనోహర్, చరణ్ గౌడ్, గణేష్ గౌడ్, విన్సెంట్, బారడ్ గణేష్, రాజేందర్, నితీష్ తదితరులు ఉన్నారు.

## బిఎల్ఎఫ్ అభ్యర్థిగా వనం నామినేషన్ దాఖల్....



**హైదరాబాద్ అక్టోబర్ 21 (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బిఎల్ఎఫ్) అభ్యర్థిగా వనం సుధాకర్ మంగళవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన కమ్యూనిస్టు పార్టీ, ప్రజా పోరాట సమితి, ఎం సి పి యు పార్టీలు బలపరిచిన వనం సుధాకర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కృష్ణానగర్ నుండి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం వరకు డబ్బులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎఫ్ చైర్మన్ నల్ల సూర్యప్రకాష్, ఎం సిపిఐ (యు) పొలిట్ బ్యూరో సభ్యులు ఉపేందర్ రెడ్డి, పి ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి, బిఎల్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి మారోజు సునీల్ కుమార్, ఎస్ యు సి ఐ రాష్ట్ర నాయకులు భరత్, సిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, వరికల్ గోపాల్, ప్రజాపతి, ఉయ్యాల లింగస్వామి గౌడ్, సంజీవ, సుకన్య, తాండ్ర కళావతి, సావిత్రి, కాశి, కర్ర దానయ్య, తుకారం నాయక్, అనిల్ కుమార్, హంసా రెడ్డి, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

## తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్



**మెదక్ జిల్లా ప్రతినిధి అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 21:** తెలంగాణ రైజింగ్ – 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ – 2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వేలో వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈ నెల 25 వతేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున అనే వెబ్సైట్ ను సందర్శించి తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.